


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1 హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 03 మే 2023

కోలాటం బృందాలకు చీరలు పంపిణీ



నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో మంగళవారం కోలాటం బృందాలకు నాంచారమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. రామాంజాపురం గ్రామంలో మే 5న జరిగే ఎరుకల నాంచారమ్మ జాతరకు తరలివచ్చే కోలాటం బృందాలకు ఆలయ కమిటీ చైర్మన్ లోకి రాజు ఆదేశాల మేరకు లక్ష్మీదేవిపేట గ్రామంలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్ల కొండ భాస్కర్, కోశాధికారి పాలకుర్తి సురేష్, గౌరవ అధ్యక్షుడు కేతిరి సారయ్య చీరలు పంపిణీ చేశారు. నాంచారమ్మ వేషధారణతో కనిపించే యువతులు కేతిరి ఇందూజ, పాలకుర్తి వైష్ణవి లకు లోకిని రాజు పంపించిన దుస్తులు అందించారు. నాంచారమ్మ భక్తులు కేతిరి రాధిక ,పాలకుర్తి జ్యోతి, కేతిరి రాజమ్మ, కేతిరి పోచమ్మ, కోలాటం బంద సభ్యులు జాడి సమ్మక్క, బీరెల్లి సారమ్మ, జేరిపోతుల విజయ, రాధ, లక్ష్మి పాల్గొన్నారు.



కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో పసిపిల్లల ఆరోగ్య లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఉన్న డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. చిన్నపిల్లలలో వచ్చే పుట్టుక లోపాలను గుర్తించి చికిత్స అందించడం ముఖ్య ఉద్దేశంగా డీఈఐసి కేంద్రాన్ని ఏర్పాటు చేసామని అన్నారు. పసిపిల్లల్లో శారీరకమైన మానసిక లోపాలను గుర్తించి అవసరమైన చికిత్స ఉచితంగా అందిస్తున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పనిచేసే అంగన్‌వాడీ టీచర్లను, ఆశా కార్యకర్తలకు పసిపిల్ల ఆరోగ్య లోపాలను గుర్తించడానికి అవసరమైన శిక్షణ అందించాలని ఆదేశించారు. పీహెచ్‌సీ డాక్టర్లు దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మండలంలోని పీహెచ్‌సీల వారిగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. డీఈఐసి కేంద్రం నిర్వహించే విధులు, లక్ష్యాల పై పూర్తి వివరాలతో తెలుగులో నివేదికను తయారు చేయాలని అన్నారు. సిబ్బందికి టెస్ట్ కండక్ట్ చేయాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ధనసరి శ్రీరామ్, ఎంసిహెచ్ పిఓ డాక్టర్ శ్రీదేవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అన్వేషిని, డాక్టర్ ఉమాదేవి, శ్రీదేవి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ శాశ్వత భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ భవేష్ విశ్వ మిశ్రా సింగరేణి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా శాశ్వత గ్రంథాలయ భవన నిర్మాణానికి సింగరేణి సెక్యూరిటీ కార్యాలయం ఆవరణలో గల 306 సర్వే నెంబర్‌లో భూమిని పరిశీలించి కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ఆ భూమి సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. 10 గుంటల స్థలాన్ని శాశ్వత గ్రంథాలయ భవన నిర్మాణానికి కేటాయించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ , భూపాలపల్లి తహసిల్దార్ ఇక్బాల్, సింగరేణి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

రేగొండ : రేగోండ మండలంలో చెన్నాపూర్ -రాజక్కపల్లి రోడ్డు విస్తరణ పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు. మంగళవారం రేగోండ మండలంలో ప్రభుత్వం మంజూరు చేసిన చెన్నాపూర్-రాజక్కపల్లి రోడ్డు వెడల్పు పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలం లోని చెన్నాపూర్ నుండి రాజక్క పల్లి గ్రామం వరకు గల 7.65 కిలోమీటర్ల గ్రామీణ్ సడక్ రోడ్డు విస్తరణకు ప్రభుత్వం రూ.5 కోట్ల50 లక్షలు మంజూరు చేసిందని తెలిపారు.

ఈ పనుల వల్ల చెన్నాపూర్, చిన్న కోడపాక, దామరంచపల్లి, విజయ పల్లి , రాజక్కపల్లి గ్రామాలు లాభపడ్తాయని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న మంచినీటి కనెక్షన్లు, పైప్ లైన్లు దెబ్బతినకుండా మిషన్ భగీరథ అధికారులను సమన్వయం చేస్తూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు ములుగు డిఈ దీలిప్ కుమార్, రేగొండ డిప్యూటి ఈఈ ఆత్మారాం, ఏఈ సతీష్ కుమార్, అర్ డబ్లూఎస్ ఈఈ మధుకుమార్, అర్ డబ్లూఎస్ ఏఈ సౌజన్య, పరమేశ్వరి, డిప్యూటి ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్, ఏఈ రంజీత్, ఇంటర్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పోలీసుల భారీ స్కెచ్

- మావోయిస్టుల ఏరివేతే లక్ష్యం
- వెంకటాపురంలో ఉన్నత స్థాయి పోలీసుల రహస్య సమావేశం
- డ్రోన్ కెమెరాలతో పరిశీలన



నవతెలంగాణ- వెంకటాపురం

మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఏజన్సీలో పోలీసులు భారీ స్కెచ్ వేసినట్లు తెలు స్తోంది. ఇందులో భాగంగానే ములుగు ఏజెన్సీ మారుమూల ప్రాంతమైన వెంకటాపురం పోలిస్టేషన్ పరిధిలో మంగళవారం పోలీసులు సమావేశం అయ్యారు. సమావేశ సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచారు.

ఈ సమావేశంలో అడిషనల్ డీజీపీ నాగిరెడ్డి, స్పెషల్ ఇన్వేస్టిగేషన్ బ్యూరో చిప్ ప్రభాకరన్, వరంగల్ రెంజ్ ఐజీ రవివర్మ తో పాటు పలు జిల్లాల పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నట్లు విశ్వసనీయ సమాచారం. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం అరన్‌పూర్ అటవీ ప్రాంతంలో మావోయిస్టు నాయకులు ఉన్నారనే సమాచారం మేరకు గత నెల 26న డీఆర్‌జీ బలగాలు కూంబింగ్ వెళ్తున్న సమయంలో మావోయిస్టులు ట్రక్‌ను పెల్చి వేశారు. ఈ ఘటనలో 10 మంది జవానులతో పాటు డ్రైవర్ మృతిచెందాడు. ఈ నేపథ్యంలో ఛత్తీస్‌ఘడ్ మావోయిస్టుల కోసం జల్లెడ పడుతున్నారు. దీంతో తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోకి మావోయిస్టులు చొరబడే ప్రమాదం ఉందనే విశ్వసనీయ సమాచారం మేరకు తెలంగాణ పోలీసులు అప్రమత్తమయ్యారు. కాగా ములుగు జిల్లా వెంకటాపురంలో పోలీసుల ఉన్నతస్థాయి సమావేశం ప్రాధాన్యతను సంచరించుకుంది. మండలంలోని కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ క్రీడా మైదానం సమీపంలోని హెలీప్యాడ్ వద్ద ఉదయం 8 గంటనుంచి పోలీసుల పహారా కొనసాగుతుంది. భారీ స్థాయిలో పోలీసు బలగాలు మోహరించడంతో మండల ప్రజల్లో ఎంజరుగుతుందో అనే అసక్తి మొదలైంది. కాఫేడ్ స్వచ్ఛంద క్రీడా మైదానంలో పోలీసుల వాహనాలు వచ్చి చేరాయి. ఆ ప్రాంతం నుంచి డ్రోన్‌కెమారా పంపీ పరిసర ప్రాంతాలన్ని పరిశీలించారు.

భయాందోళనలో ఏజెన్సీ

ఏజెన్సీలో మావోయిస్టు యాక్షన్‌టీంలు సంచరిస్తున్నాయంటూ పోలీసులు మావోయిస్టుల ఫొటోలతో కూడిన గోడపత్రాలు విడుదల చేశారు. వారి ఆచూకి తెలిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు ఏజన్సీలో ప్రచారం చేపట్టారు. ఇదే క్రమంలో పోలీసులు డ్రోన్‌కేమారాతో సరిహద్దు అటవీ ప్రాంతాలతో పాటు , గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇప్పటికే పలుమార్లు తనిఖీలు చేట్టారు. ఈక్రమంలో పోలిసు ఉన్నతాధికారులు సమావేశమవ్వడంతోపాటు డ్రోన్ కెమారాలతో సమీప అడవుల్లో పరిశీలించడంతో ఏంజరుగుతుందోనని ఏజన్సీ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతి

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతి అని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల(మల్టిపర్పస్ వర్కర్స్) జీతాలు మేడే సందర్భంగా నెలకు రూ. 1000 అదనంగా పెంచినందుకు మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే కానుకగా రాష్ట్రంలోని 1,06,474 మంది పారిశుధ్య కార్మికులు, శానిటేషన్ కం మల్టీపర్పస్ వర్కర్లకు అదనపు వేతనం ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జీహెచ్‌ఎంసి సహా రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, మెట్రో వాటర్ వర్క్స్ తో పాటుగా అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు ఈ వేతన పెంపును తక్షణమే అమలు చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశించినట్లు పేర్కొన్నారు. సఫాయన్న నీకు సలాం అనే నినాదంతో పారిశుధ్య కార్మికుల కషి త్యాగాలను గుర్తిస్తూ వారి సంక్షేమం అభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందన్నారు. కష్టించి పనిచేసే ప్రతి కార్మికుడి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ పల్లెలు, పట్టణాలు గుణాత్మక అభివద్ధి సాధించడంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ గొప్పదని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో పారిశుధ్య కార్మికుల జీతాలు నెలకు రూ.500 , 1000 ఉంటే ప్రస్తుతం రూ.9500వరకు పెరిగాయని తెలిపారు. పెంచిన వేతనాలు మే1 నుంచే అమలులోకి వస్తాయని అన్నారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా రాష్ట్రంలోని గ్రామాలలో అనేక మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, గ్రామాలలో సక్రమ పారిశుధ్య నిర్వహణ ద్వారా దోమలు లేని గ్రామాలుగా తయారు చేయడంలో, సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామాలను గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు తమ ప్రాణాలను సైతం పనంగా పెట్టి కాపాడుతున్నారని తెలిపారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలు అందించారని అన్నారు. ఈకార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు ఎన్ని కష్టాలో !

కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యం



నవతెలంగాణ- దంతాలపల్లి

రైతు జీవితమే నేడు ఒక గండంగా మారింది. అతివష్టి, అనావష్టికి తోడు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు నిండా మునుగుతున్న పరిస్థితి. పంట పండించేందుకు నకిలీ విత్తనాలు, నకిలీ మందుల బెడదతోపాటు అప్పుల బాధలు తట్టుకుని కష్టిస్తే అకాల వర్షంతో పంట నష్టం వాటిల్లింది. దీంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. మరి కొంతమంది రైతులు పండించిన వరి ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో విక్రయించడానికి తీసుకుస్తే అకాల వర్షంతో తడిసి ముద్దై కొట్టుకుపోయిన పరిస్థితి. ఇందుకు దంతాలపల్లి మండలమే నిదర్శనం. కుమ్మరికుంట్ల, రెపోని, ఆయా గ్రామాల్లో ని కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయి వరద నీటిలో కొట్టుకుపోయింది. కేంద్రాల్లో సరైన వసతులు లేకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో సుమారు యాసంగిలో 9733 ఎకరాల వరి సాగు చేయగా 15073 మెట్రిక్ టన్నుల పంట వస్తుందని అంచనా. ఉన్నదాన్ని ప్రభుత్వం త్వరగా కొనుగోలు చేసి ఆదుకోవాలని, తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

మొక్కజొన్న మొలకలు తిని 10 మూగజీవాలు మృతి



నవతెలంగాణ -నెక్కొండ రూరల్

మండలంలోని తోపనపల్లి గ్రామంలో గొర్రెల కాపరులు గొర్రెల, మేకలను మేత కోసం తీసుకెళ్లగా మొక్కజొన్న చేనులో వర్షానికి మొలకెత్తిన మొలకలను తిన్న మూగజీవాలు పది మత్యువాత పడిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధిత కాపరులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తోపనపల్లికి చెందిన రైతులు రోజువారీగా గొర్రెలను, మేకలను మేపేందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో మొక్కజొన్న చేనులో మొల కెత్తిన మొలకలను తిన్న 9 మేకలు, ఒక్క గొర్రె మతి చెందినట్లు బాధితులు మెరుగు సంపత్ ,ఓర్రె మల్లేష్, కన్నబోయిన సంపత్, నీలకంఠం వెంకన్నలు తెలి పారు. సుమారు రూ.లక్ష50వేలకు పైగా నష్టం జరిగినట్టు బాధిత కుటుంబాలు తెలిపారు. తమను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు వేడుకున్నారు. మేకలు , గొర్రెలు చనిపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకం దారుల సంఘం(జీఎంపీస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ప్రభుత్వాన్ని కోరారు. అకాల ఘటనలతో చనిపోయిన మూగజీవాలకు ప్రత్యేకంగా నష్ట పరిహారం అందించి బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం ప్రకటించాలి

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి : గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-చిట్యాల

అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కేంద్రంలో తడిసిన వరి ధాన్యాన్ని, చల్లగరిగ గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి చేతికందే సమయంలో వరి మొక్కజొన్న పంటలు అకాల వర్షం కారణంగా కన్నీళ్లే మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలు, ఈదురుగాలులు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులను నిలువునా ముంచిందన్నారు. దెబ్బతిన్న వరి, మొక్కజొన్న, మామిడి, ఇతర పంటలను రెవెన్యూ అధికారులు సర్వే చేసి, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఒక్కో ఎకరానికి రూ.50వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. తడిసిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన వరి, మొక్కజొన్న, పలు పంటలను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని గ్రామాలలో గతంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలో రైతులు ధాన్యం పోసుకొని రోజులు గడుస్తున్న ఇంతవరకు కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలన్నారు. అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునే వరకు పోరాడుతామన్నారు. జీఎస్సార్ వెంట జిల్లా నాయకులు, సీఆర్ పల్లి సర్పంచ్ మోకిరాల మధువంశీకష్ణ, ఎంపీటీసీ దబ్బెట అనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్, ముఖ్య నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, నల్ల రాజిరెడ్డి, దూదిపాల బుచ్చిరెడ్డి, జయపాల్ రెడ్డి, గుండ చందర్, మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, మండల నాయకులు మోతె రాజమౌళి, తిప్పి కష్టారెడ్డి, ప్రభాకర్, గజ్జి రమేష్, అల్లం ఓదెలు, కౌడ గాని నవీన్, అచ్చే సంతోష్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ఉన్నారు.

గణపురం : ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వమే అన్నివిధాలా ఆదుకోవాలని టీపీసీసీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని బస్వరాజుపల్లి గ్రామంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న వరి పొలాలను కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించారు. వరి పొలాల్లో వడ్లు రాలిపోయి, నేలవాలిన పంటలను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పంటలను రెవెన్యూ అధికారులు సర్వే చేసి ఒక్కో ఎకరానికి రూ.50వేలు చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, మండల వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, ఎంపీటీసీ జంగిలి సుధాకర్, నాయకులు కట్ల మల్లయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఆసియాలోనే అతి పెద్ద చర్చి

సందర్శకులే భాగస్వాములై నిర్మాణాలు

ఏకకాలంలో 30 వేలమంది ప్రార్థనలకు వీలు

ఈ నెల 4న క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం ప్రారంభం





నవతెలంగాణ-ధర్మసాగర్

ఈనెల 6న ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చి ప్రారంభోత్సవం ఉంటుందని, అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని దైవజనులు పాల్సన్ రాజ్, జయప్రకాష్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కరుణాపురం గ్రామంలో క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో దైవజనులు పాల్సన్ జై ప్రకాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద చర్చి నిర్మాణం చేయడానికి సందర్శకులే భాగస్వాములుగా ఉండి నిర్మాణానికి సహకరించడం గొప్ప విశేషం అన్నారు. చర్చి నిర్మాణానికి ప్రతిరోజు దాదాపు 500మంది చొప్పున స్వచ్ఛందంగా నిర్మాణ పనుల్లో పాలుపంచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. 11 ఎకరాల్లో నిర్మితమైన క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరం ఆసియా ఖండంలోనే అతిపెద్ద చర్చిగా నిర్మించామన్నారు. ఈ ప్రార్థన మందిరాన్ని ఈనెల 4న అంగరంగ వైభవంగా ప్రారంభించడానికి సిద్ధమైందని తెలిపారు. ఈ నిర్మాణం సందర్శకుల సౌకర్యార్థం ఏకకాలంలో 30వేల మంది ప్రార్థన చేసేందుకు వీలుగా నిర్మాణాలు చేపట్టినట్టు తెలిపారు. ఈ అద్భుత కట్టడాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీలు, ఎమ్మెల్యేలు,మంత్రులు వివిధ పార్టీల నేతలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొంటారని, విజయవంతం చేయాలని కోరారు.

ధాన్యం కొనుగోలు చేస్తారా... చేయరా ?

ధాన్యం కుప్పల వద్ద రైతుల ఆందోళన



నవతెలంగాణ-మల్హర్‌రావు

రబీ సీజన్‌లో పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం, అధికారులు కొనుగోలు చేస్తారా..చేయరా ? అని మండల రైతులు ప్రశ్నిస్తున్నారు. మంగళవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో విక్రయించడానికి అరబోసిన ధాన్యం కుప్పల వద్ద రైతులు విష్ణువర్ధన్ రెడ్డి,శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి,రాపల్లి కుమార్,గ్రై నరేశ్,బొబ్బిలి మొగిలి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వరి కోతలు ప్రారంభించి మూడు వారాలు దాటుతున్న కొనుగోలు కేంద్రాలు ప్రారంబించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటికే కుప్పలు తెప్పలుగా పోశామని చెప్పారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో అకాల వర్షాల వల్ల అరబోసిన ధాన్యం రాశులు తడిసి ముద్దైతున్నట్లుగా వాపోయారు. ఇటీవల భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పిఏసిఎస్, డిసిఎంస్ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాలు ప్రారంబించాలని,అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా రైతులకు ప్లాస్టిక్ పర్దాలు అందించాలని ఆదేశించిన విషయం తెలిసిందే. అయినా మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంబానికి నోచుకోకపోవడం దురదష్టకరమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలు ప్రారంబించి ధాన్యాన్ని సేకరించాలని విజ్ఞప్తి చేశారు.

మెడికల్ సబ్ సెంటర్ స్థల పరిశీలన



నవతెలంగాణ-రేగొండ

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మంగళవారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామములో మెడికల్ సబ్ సెంటర్ నిర్మాణం కొరకు రూ.20 లక్షలు మంజూరు కాగా స్థల పరిశీలన చేశారు. గ్రామానికి చెందిన గుర్రాల వెంకటరెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మెడికల్ సబ్ సెంటర్కు రెండు గుంటల స్థలాన్ని ఇస్తానని అంగీకరించారు. స్థల పరిశీలన కార్యక్రమానికి జెడ్పీ సీఈవో విజయలక్ష్మి, డీపీఓ ఆశలత, మండల ప్రత్యేక అధికారి సామ్యేలు, ఎంపీడీవో సురేందర్, తాసిల్దార్ షర్పుద్దీన్ , మెడికల్ ఆఫీసర్ హిమ బిందు ఎంపీ ఓ రాంప్రసాద్ స్థానిక సర్పంచ్ సంధ్య వెంకటేశ్వర్లు పాల్గొని స్థలాన్ని పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించారు.



నిర్మాణాలు పూర్తి చేసి పేదలకు పంచాలి

డబుల్ బెడ్ రూమ్‌ల ఇండ్ల నిర్మాణం వద్ద పేదల ధర్నా

నవతెలంగాణ- ములుగు

డబుల్ బెడ్రూంలో నిర్మాణం వెంటనే పూర్తి చేసి పేదల పంచాలని ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నుండి డబుల్ బెడ్ రూమ్‌ల వరకు నిరుపేదలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, డబుల్ బెడ్ రూముల ఇండ్ల ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించి కాంట్రాక్టర్‌తో చర్చించారు. ధర్నా వద్దకు ములుగు పోలీసులు చేరుకున్న ధర్నాను విరమింపజేశారు. అనంతరం ములుగు జిల్లా జేఏసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఆరేడు సంవత్సరాల అవుతున్న ఇంతవరకు పూర్తి కావడం లేదని, ఇది కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అని ఆరపించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సచివాలయాన్ని 26 నెలల్లోపే పూర్తిచేసిన కెసిఆర్ 8 సంవత్సరాలుగా ములుగులో 95 ఇండ్లు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. మంత్రిగా చందులాల్ ఉన్నప్పుడు ములుగు పట్టణానికి 95 ఇండ్లు మంజూరు అయితే అవి ఇంతవరకు పూర్తి కాలేదని అన్నారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూములను వెంటనే పూర్తి చేయాలని, ములుగు పట్టణానికి ఇప్పుడు కొత్తగా 500 డబుల్ బెడ్రూంలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాత 95 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పూర్తి చేసి అర్హులైన నిరుపేదలకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ గౌడ్, మహిళా నాయకురాలు ములుగుజురత్న, ఝాన్సీ, గద్దల లక్ష్మి, తదితరుల మహిళలు నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఆరోగ్య మహిళా కేంద్రాలు మహిళలకు వరం

అదనపుకలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ -వెంకటాపురం

రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య మహిళా కేంద్రాలు మహిళలకు వరం అని అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి అల్లేం అప్పయ్యతో కలిసి పరిశీలించారు. మహిళలకు అందిస్తున్న సేవల వివరాలను వైద్యాధికారి భవ్యశ్రీని అడిగి తెలుసుకున్నారు. వైద్యశాలల్లో నిర్వహిస్తున్న పరీక్షలను రోగులతో ఫోన్‌లో అడిగితెలుసుకున్నారు. ప్రతి మంగళవారం వైద్యశాలకు వైద్యంకోసం వస్తున్న మహిళల వివరాలు, వారికి మెరుగైన వైద్య పరిక్షల కోసం ములుగు వైద్యశాలకు పంపిస్తున్న వివరాల రికార్డులను పరిశీలించారు. ఇప్పటివరకు మహిళా ఆరోగ్య కేంద్రంలో 556మంది మహిళలకు వైద్య పరిక్షలు నిర్వహించి వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న 50మంది మహిళలను ములుగు జిల్లా వైద్యశాలకు తరలించి నట్లు వైద్యాధికారి తెలిపారు. మహిళలకు సంబందించిన 8 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత వెద్యం అందించడం జరుగుతుందని ఇలా త్రిపాఠి తెలిపారు. ఈ అవకాశాన్ని ఏజన్సీ మహిళలు ఉపయోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ, సర్పంచ్ చిడెం యామిలి, తహసీల్దారు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
బుధవారం 03 మే 2023



'పనులు సత్వరమే పూర్తి చేయాలి'

నవతెలంగాణ -మహాముత్తారం

మన ఊరు-మనబడి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం మండల పరిధి మాదారం, యామన్‌పల్లి, నల్లగుంట, మీనాజీపేట గ్రామాల్లో మంజూరైన మన ఊరు మన బడి పనులను పరిశీలించి ఈ నెల 20లోపు పూర్తి చేయాలని ఎస్‌ఎంఎసీ చైర్మన్‌లను ఆదేశించారు. 20న మరలా వచ్చి పనులను పరిశీలిస్తామన్నారు. ఆయన వెంట మండల పరిషత్ అధ్యక్షులు శ్రీమతి రత్నం సుభద్ర, జిల్లా ప్రాదేశిక నియోజక సభ్యులు శ్రీమతి లింగమల్ల శారద, మండల పరిషత్ అభివద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు, తహసీల్దార్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావు, పీఆర్ డీఈ శేషగిరిరావు, ఏఈఈ సురేష్, మరియు సర్పంచ్‌లు అజీమా బేగం, బక్కయ్య , రాజయ్య ఉన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని మల్లూరు, నర్సింహసాగర్ గ్రామాల్లో సెర్ప్ డీఆర్డీఏ అద్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకెపి ఏపీఎం అప్పారావు మంగళవారం ప్రాంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తరలించి ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడుకు రూ.2060, సీ గ్రేడుకు రూ.2040 మద్దతు ధర పొందాలన్నారు. నిభందనల మేరకు తాలు, తేమ, రంగు మారిన, మొలకెత్తిన దాన్యం తీసుకు రావద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ నరేందర్, సీసీ శ్రీను, ఏఈఓ భావన, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



కరాటే వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని బయ్యక్కపేట ఆశ్రమ పాఠశాల ఆవరణలో కరాటే ట్రైక్వాండో ములుగు జిల్లా యూత్,స్పోర్ట్స్ ఆధ్వర్యంలో కరాటే మాస్టర్ చందా హనుమంతరావు అధ్యక్షతన సర్పంచ్ గుర్రం రమ సమ్మిరెడ్డి మంగళవారం ఉచిత కరాటే వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమాసమ్మిరెడ్డి మాట్లాడుతూ మహిళల ఆత్మ రక్షణార్థం కరాటే అవసరం అని, మహిళలు యువత నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని తెలిపారు. బయ్యక్కపేట, నార్లాపూర్, వెంగళాపూర్, కాల్వపల్లి, ఊరట్టం, మేడారం పరిసర ప్రాంతాల గ్రామపంచాయతీలో నుండి యువత అధిక సంఖ్యలో పాల్గొని కరాటే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కరాటే మాస్టర్ చందా హనుమంతరావు మాట్లాడుతూ ఈ కరాటే శిక్షణ శిబిరంలో మెలకువలు నేర్చుకొని రాష్ట్ర, జాతీయస్థాయిలో క్రీడాకారులు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



అండర్-19 క్రికెట్‌లో మండల యువకులు

నవతెలంగాణ -వెంకటాపురం

తమిళనాడు రాష్ట్రం లో రెడ్ టెన్నీస్ పెడరేషన్ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో నిర్వహించిన అండర్-23, 19 క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టు మూడవ స్థానంలో నిలిచింది. ఈ పోటీలు ఏప్రిల్ 26 నుంచి 30 వరకు జరిగాయి. ఈ పోటీల్లో పలు రాష్ట్రాల కు చేందిన జట్లు పోటీ పడ్డాయి. ఈ పోటీల్లో తెలంగాణ మూడవ స్థానంలో నిలవగా జట్టులో మండల కేంద్రానికి చెందిన సుమంత్ తో పాటు ఆలుబాక, వెంగళరావుపెటకు చెందిన సూర్య, నిఖిల్, చందు, రవితేజ ఉన్నారు. ఈ జట్టులో ప్రాతినిధ్యం వహించిన యువకులను మండల యువకులు కొనియాడారు.

ఇసుక రవాణా చేస్తే చర్యలు : తహసీల్దార్

నవతెలంగాణ- వెంకటాపురం

గోదావరి నది పాయ నుంచి ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని తహసీల్దారు నాగరాజు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో అక్రమ ఇసుక రమాణా చేస్తున్న ప్రాంతాలను రేవేన్యూ సిబ్బంది పరిశీలించారు. ఎటువంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్‌ల ద్వారా ఆసుక రవాణా చేస్తే ట్రాక్టర్‌లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు.

సూరారంలో డ్రైడే కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి సూరారం గ్రామంలో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సుందరంగా హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రత పాటించాలని కోరారు. సూపర్వైజర్ మసకలి, కనకదుర్గ, శైలజ, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో అండగా బీమా యోజన

నవతెలంగాణ-గణపురం

ఆపదలో బీమా యోజన అండగా నిలుస్తుందని చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు అన్నారు. చెల్పూర్ గ్రామానికి చెందిన కోడిపుంజుల సమ్మయ్య, బొమ్మినేని సారంగపాణి, పసుల రాజ్ కుమార్ మృతి చెందగా బాధిత కుటుంబాలకు బీమా యోజన కింద ఒక్కొక్కరికి రూ. 2లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ కౌన్సిలర్ ప్రేమ్ కుమార్. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు చెల్పూర్ బ్యాంక్ మేనేజర్ మనోజ్ కుమార్, చెల్పూర్ ఎంపీటీసీ-2 చెన్నూరి రమాదేవి మధుకర్, ఎంపీటీసీ -3 పొన్నగంటి సుదర్శ మలహల్‌రావు, క్యాషియర్ అశోక్, ఫీల్డ్ ఆఫీసర్ సతీష్, బ్యాంకు మిత్రలు బోడ పున్నంచందర్, పి మమత తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల నిరవధిక సమ్మె @ 5వరోజు

- జేపీఎస్, ఓపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని మండల కారోబార్ సంఘం డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కార్యదర్శుల నిరవధిక సమ్మె మంగళవారం 5వరోజు కొనసాగింది. పంచాయతీ కార్యదర్శులకు మండల కారోబార్ల సంఘం సంఘీభావాన్ని ప్రకటించింది. సంఘం నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నోటిఫికేషన్ ప్రకారం 3 సంవత్సరాలకే రెగ్యులరైజేషన్ చేయాల్సి ఉన్నా, ప్రొబేషనరీ కాలాన్ని సంవత్సరం పొడిగించి 4 సంవత్సరాలుగా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొబేషనరి పూర్తియినప్పటికీ రెగ్యులరైజ్ చేయకపోవడం దురదృష్టకరమన్నారు. గ్రామపంచాయతీస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, సిబ్బందితో కలిసి కష్టపడి పని చేయటం ద్వారా గ్రామలన్ని సస్యశ్యామలం అయ్యాయన్నారు. వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. సంఘీభావం ప్రకటించిన మండల కారొబార్ల సంఘానికి కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సమ్మెలో కూర్చున్న జూనియర్, ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు అల్పాహారం అందించారు.

మహదేవపూర్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె 5వ రోజుకు చేరిన సందర్భంగా మహదేవపూర్ ఎంపీపీ బన్సోడ రాణిభాయ్‌రామారావు, పలిమెల ఎంపీపీ కుర్సం బుచ్చక్క, ఎంపీటీసీ దంధేర కళ్యాణి, బొమ్మపూర్ సర్పంచ్ ఓడేటి పద్మా రవీందర్ రెడ్డి, కుదురుపల్లి సర్పంచ్ కోట లక్ష్మీసమ్మయ్య, ఎడపల్లి సర్పంచ్ కుమ్మరి చిన్న మల్లయ్య, కాలేశ్వరం ఎంపీటీసీ రేవల్లి మమత నాగరాజు, పంకెన సర్పంచ్ బొచ్చు శ్రీనివాస్ మోదేడు సర్పంచ్ చిడెమ్ నాగయ్య మద్దతు తెలిపారు. కార్యదర్శుల డిమాండ్స్ నెరవేర్చాలని కోరారు. అలాగే మహదేవపూర్ మండల కేంద్రంలో పంచాయితీ కార్యదర్శులకు పలిమెల ఎంపీపీ బుచ్చక్క, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రాంమోహన్‌రావు, ఎంపీటీసీ దందేరా కల్యాణి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దందెర రాజేందర్ మద్దతు తెలిపారు.

మహాముత్తారం : మహాముత్తారం మండల పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మెకు ఎంపీపీ రత్నం సుభద్ర మంగళవారం మద్దతు తెలిపారు. ఓపిఎస్, జెపిఎస్ అందరినీ రెగ్యులర్ చేయాలన్నారు.









ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులతో వెట్టి చాకిరి చేయించుకుంటూ, కాంట్రాక్టు ఉద్యోగులుగా తీసుకొని మూడేళ్లలో రెగ్యులర్ చేస్తామన్న ప్రభుత్వ హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ప్రభుత్వ వేధింపులు భరించలేక చాలామంది చనిపోయారని, మరి కొంత మంది రాజీనామా చేశారని అన్నారు. ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శిలను రెగ్యులర్ చేయాలని అన్నారు. వైస్ ఎంపీపీ ఉమా దేవేందర్ రెడ్డి, జెడ్పీటీసీ లింగమల్ల శారదదుర్గయ్య, బొర్లగూడెం ఎంపీటీసీ వసంత రూప నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెల్మరెడ్డి అనిల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రెగ్యులర్ చేయాలి : సర్పంచులు, ఎంపీటీసీలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని మండల సర్పంచులు ఎంపీటీసీలు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు క్రమబద్ధీకరణ కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శిబిరానికి వారు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు భూక్యా మోహన్ రాథోడ్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్లు న్యాయమైనవని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళా కార్యదర్శులకు ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు మాదిరిగా ప్రసూతి సెలవులు సహా అన్ని ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేసారు.

కాటారం : కాటారం మండలం పరిషత్ కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న దీక్షకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వేమునురి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకానీ సమ్మయ్య మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను నాలుగు సంవత్సరాలుగా వ్యక్తి చాకిరీ చేయించుకుని రెగ్యులైజేషన్ చేయకుండా కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని, వెంటనే పంచాయతీ కార్యదర్శులను రెగ్యులైజేషన్ చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చినా తాము మద్దతిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సమ్మయ్య, పిసిసి మహిళ కార్యదర్శి సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రమేష్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఎంపీటీసీ జాడి మహేశ్వరిరమేష్, యూత్ అధ్యక్షులు చీమల సందీప్, సర్పంచ్ రఘురాంనాయక్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎన్పీడీసీఎల్ డిఈ పులుసం నాగేశ్వరరావు

నవతెలంగాణ- తాడ్వాయి

విద్యుత్ ప్రమాదాలపై వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ డీఈ పులుసం నాగేశ్వరరావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ప్రజా ప్రతినిధులు, విద్యుత్ వినియోగదారులతో ఏఈ వేణు కుమార్ అధ్యక్షతన విద్యుత్ భద్రత వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విద్యుత్ భద్రత వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్పీడీసీఎల్ డిఈ పులుసం నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్తును ఆదా చేయడంతో పాటు, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన విద్యుత్ అధికారులు సిబ్బందికి సమాచారం అందించాలని, సొంత పనులతో ప్రమాదాల బారిన పడద్దని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ సంబంధిత సమస్యలు, ఫిర్యాదులు చేయడానికి కార్పొరేట్ కార్యాలయం ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్లు 0870- 2461552, 0870-2461505 నంబర్లకు గాని, టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 0028 లేదా 1912కు ఫోన్ చేయాలన్నారు. ఎన్పీడీసీఎల్ ఏఈ వేణు కుమార్ మాట్లాడుతూ విద్యుత్తును అవసరాలకు అనుగుణంగా వాడుకోవాలని, విద్యుత్ వాడకం పట్ల జాగ్రత్తగా ఉండి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, లైన్ ఇన్స్పెక్టర్ నర్సింగరావు, లైన్మెన్ కూచన సతీష్, జేఎల్ఎం షేక్ అమీర్ పాషా, తాడు సబ్‌స్టేషన్లో విద్యుత్ సిబ్బంది, ఆపరేటర్లు, మండల ప్రజా ప్రతినిధులు, అగ్రికల్చర్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులు పోరాటాలకు సిద్ధం కావాలి

- ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు గొంది రాజేష్, రాష్ట్ర నాయకులు తవిటి నారాయణ

నవతెలంగాణ - ములుగు

సమస్యల పరిష్కారం కోసం గిరిజనులు పోరాటాలకు సిద్ధం కావాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా ఉపాధ్యక్షులు గొంది రాజేష్, రాష్ట్ర నాయకులు తవిటి నారాయణ పిలుపునిచ్చారు. మండల పరిధి రాయినిగూడెం గ్రామ పంచాయతీ ఆవరణలో సంఘం ములుగు మండల మూడో మహాసభ మంకిడి కృష్ణ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ లక్నవరం చెరువు ముంపునకు గురవుతున్న భూముల రైతులందరికి నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు. కాస్తులో ఉన్న పోడు భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన హక్కుల సంరక్షణ కోసం ఈనెల 5,6 తేదీలలో భద్రాచలంలో నిర్వహించే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గిరిజన సంఘం జెండా ఆవిష్కరణ చేసి సంఘం ములుగు మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా మంకిడి కష్ణ ప్రధాన కార్యదర్శి గా కొటేం లింగస్వామి, ఉపాధ్యక్షులుగా గొంది రవికుమార్, ఈసం ముత్తారావు, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆరు జీపీల పరిధి 50మంది గిరిజనులు పాల్గొన్నారు.



చిరుతల రామాయణం నాటక ప్రదర్శనకు అపురూప స్పందన

- మానవ సంబంధాలను గుర్తు చేసేదే చిరుతల రామాయణం : పుట్ట మధు

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం దామరకుంట గ్రామంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శన కొనసాగుతోంది ఇందులో భాగంగా మూడవరోజు మంగళవారం శ్రీరామచంద్రుని శోకాసనం ఘట్టం ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. సందర్శకులు అధిక సంఖ్యలో పాల్గొని నాటక ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ముఖ్య అతిథిగా పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జిల్లా నాయకులు జక్కు రాకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ మానవ సంబంధాలను గుర్తుచేసేదే చిరుతల రామాయణం అని అన్నారు. చిరుతల రామాయణంలో ప్రతి ఒక్కరు కొన్ని సందర్భాల్లో ఏడుస్తూ, నవ్వుతూ ఉంటారని గుర్తు చేశారు. సీతాదేవి స్త్రీలకు ఆదర్శమన్నారు. మానవజాతికే అన్నదమ్ములంటే రామలక్ష్మణులు ఆదర్శమన్నారు. నేటి కాలం యువత తండ్రి ముందే సిగరెట్ మందు తాగుతున్నారని, మొబైల్స్‌తో పూర్తిగా యువత చెడిపోయిందని అన్నారు. చిరుతల రామాయణం పట్టాభిషేకానికి విరాళం అందజేశారు. ఎంపీటీసీ బాసాని రవి, కుడుదుల రాజబాపు, భూపెల్లి రాజు, జిల్లాల శంకర్, రామ్ శెట్టి ఆంజనేయులు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



గిరిజన రైతు మృతి పట్ల విచారణ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి రాజునాయక్ గిరిజన రైతు ఇటీవల పారెస్ట్ అధికారుల వేధింపులతో మనస్తాపం చెంది గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు విచారణ చేపట్టినటు తెలుస్తోంది. 25 రోజుల క్రితం అటవీశాఖ అధికారుల వేధింపుల వల్ల మృతి చెందిన రాజునాయక్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా, మండల ఎస్‌హెచ్‌ఆర్సీ నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీతోపాటు పలు గిరిజన సంఘాలు ధర్నాలు రాస్తారోకోలు చేశాయి. వారం రోజుల క్రితం గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, పంచాయతీరాజ్ శాఖ ఎర్రబెల్లి దయాకర్ రావుకు లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సైతం సమర్పించారు. ఈ మేరకు గిరిజన శాఖకు చెందిన డిటిడిఓ దొంతుబోయిన వెంకన్న, తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరిత, అటవీశాఖ అధికారులు కొయ్యూరు రేంజ్ అధికారి కిరణ్, డ్యూటీ డేంజర్ కొమురయ్య, సెక్షన్ అధికారి ఇంతియాజ్ అలీ, బీట్ అధికారి వనజ మంగళవారం విచారణ చేపట్టారు. రాజునాయక్ భూముల పత్రాలు, భూ హద్దులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు అజ్మీర పూల్ సింగ్ నాయక్, భూపాల్ పల్లి జిల్లా అధ్యక్షులు అజ్మీర సమ్మయ్య నాయక్, రమేష్ నాయక్ మోహన్ నాయక్ కష్ణ నాయక్ కిషన్, రాజు నాయక్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి : డీహెచ్‌పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకుడు డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో డీహెచ్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నేరెళ్ల జోసెఫ్ అధ్యక్షతన జరిగింది.జిల్లా అధ్యక్షులు,కార్యదర్శి రాచపల్లి భద్రయ్య, జగ్గం కుమారస్వామి హాజరై మాట్లాడుతూ దళితబంధు కొంతమందికి మాత్రమే ఇస్తున్నారని అది కూడా బీఆర్ఎస్ కార్యకర్తలకు ఇస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్లీనరీ సమయంలో ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని సీఎం పేర్కొన్నారన్నారు. ఒక్కొక్కరి వద్ద మూడు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని చెప్పారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యేలు, అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు దళితులకు అనేక హామీలు ఇచ్చి నెరవేర్చలేదన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూములు అమలు కాలేదని, ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఇంజపెల్లి శంకర్, మరాఠీ కాంతారావు, కోశాధికారి పెద్దమాముల సంధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు పీక రవికాంత్, బొజ్జపల్లి నర్సింగ్, బవుత్ చిరణ్ తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రులను హింసిస్తే కఠిన చర్యలు

- ఎంపీపీ పంతకాని సమ్మయ్య

నవతెలంగాణ - కాటారం

తల్లిదండ్రులను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007 పై మండలంలోని ప్రజాప్రతినిధులకు, అధికారులకు మండల స్థాయి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సమ్మయ్య మాట్లాడుతూ జన్మనిచ్చి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధుల పేరుతో వదిలించుకోవాలనుకోడం సిగ్గుచేటని అన్నారు. తల్లిదండ్రులను, వద్ధులను హింసిస్తే చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని ఎస్సై శ్రీనివాస్‌ను కోరారు. ఆస్తులను లాక్కొని తల్లిదండ్రుల బాగోగులు చూడని కొడుకులు, కూతుళ్ల పేరుపై ఉన్న ఆస్తులను తిరిగి వారి తల్లిదండ్రుల పేరుపై నమోదు చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. వృద్ధుల సంక్షేమాన్ని మరచి, వారి ఆస్తులు కాజేసే వారికి ఎలాంటి చర్యలు ఉంటాయి, వృద్ధుల సంక్షేమం కోసం చట్టం ఏం చెబుతుంది ? అనే విషయాలను సఖి కేస్ వర్కర్ సరిత తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంపీడీవో శంకర్ నాయక్,తహసీల్దార్ జీవాకర్ రెడ్డి , సీడీపీఓ రాధిక, ఎస్సై శ్రీనివాస్, డీసీపీఓ వెంకటస్వామి, సూపరువైజర్లు అరుణ, వీణ, ఎంపీటీసీలు, సర్పంచులు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-గణపురం



గ్రామ పంచాయతీ సిబ్బంది, మున్సిపాలిటీ కార్మికులకు మరో రూ.1000 వేతనం పెంచినందుకు మంగళవారం గణపురం. చెల్పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్, నడిపెల్లి మధుసూదన్ రావు గ్రామ పంచాయతీ సిబ్బంది జన్నే.రాదక్క, మార్క రమేష్,అమత,వెంకట లక్ష్మీ వనమ్మ,రాజేశ్వరి,సుగుణ, వేణు తదితరులు పాల్గొన్నారు

కేజీబీవీ ఉద్యోగులకు వేసవి సెలవులు ఇవ్వాలి

- డీటీఎఫ్ జిల్లా నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్రంలోని వివిధ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయినులకు వేసవి సెలవులు ఇవ్వకుండా, ప్రతిరోజు పాఠశాలలకు వెళ్లాలని సమగ్ర శిక్షా స్టేట్ ప్రాజెక్ట్ అధికారి ఆదేశాలు జరీచేయడం సరికాదని, అన్ని పాఠశాలల మాదిరే కేజీబీవీ ఉద్యోగులకు వేసవి సెలవులు ఇవ్వాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎ రమణారెడ్డి, ఎ తిరుపతి డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు రెసిడెన్షియల్ పద్ధతిలో నడుస్తున్నందున, అందులో పనిచేసే మహిళా ఉపాధ్యాయులు ఇప్పటికే సెలవు దినాల్లో,పండుగ రోజుల్లో, నైట్ డ్యూటీ పేరుతో అనేక రకాల విధులు నిర్వహిస్తూ తీవ్ర పని ఒత్తిడికి లోనవుతున్నారని అన్నారు. విద్యార్థులు లేనప్పటికీ వేసవిలో ప్రతిరోజు పాఠశాలకు హాజరు కావాలని హుకుం జారీ చేయడం విరమించుకోవాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకపోవడం,సెలవుల మంజూరులో ఇబ్బందులకు గురిచేయడం, ఉద్యోగ భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలను పట్టించుకోకుండా హుకుం జారీచేయడం సరికాదన్నారు.



వసతి గృహ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రాజు

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర ఎస్ఎంఎస్ వసతి గృహంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులు ప్లాస్టిక్ బియ్యం తినలేక అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భోజనం రుచికరంగా ఉండటం లేదన్నారు అద్దె భవనాల్లో ఇరుకు గదుల్లో విద్యార్థులు కనీస మౌలిక సదుపాయాలు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వసతి గృహం భవన నిర్మాణం గత రెండు సంవత్సరాలుగా పూర్తి చేయట్లేదన్నారు. వెంటనే నూతన భవన నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వసతి గృహంలో ఉన్న బియ్యం వెంటనే మార్చి నాణ్యమైన రైస్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చేన్నూరి రాజు, దేవేందర్, కమలకర్, శేశి, వసతి గృహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు అవగాహనా సదస్సు

నవతెలంగాణ -మహాముత్తారం

నేడు(బుధవారం) ఉదయం 11 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షులు రత్నం సుభద్ర అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్ చట్టం 2007, తల్లి తండ్రులు, వయో వృద్ధుల సంక్షేమం పట్ల మండల పరిధి ప్రజా ప్రతినిధులు, అధికారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా నుండి కౌన్సిలర్లు హాజరై అవగాహన కల్పిస్తారన్నారు. మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా ప్రాదేశిక నియోజక సభ్యులు లింగమల్ల శారద, మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచ్‌లు, తహసీల్దార్, ఎస్ఐ, ఎంపీఓ, ఐసీడీఎస్ సూపర్వైజర్, ఏపీఎం,ఏపీఓ అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.







స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని పంతులుపల్లి గ్రామానికి చెందిన గుండెవేగిన సురేందర్ అనారోగ్యంతో పక్షవాతానికి గురికాగా వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించిన మిత్రులు మామిండ్ల రాజేందర్, ఊరటి సాయిరాజ్, పెంతల ప్రమోద్, ఇతర మిత్రులు అందించి రూ.13వేలు వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సుధాకర్, ఆవునూరి అశోక్, మామిండ్ల రాజు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భూలక్ష్మి పండుగ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

కోతుల నడుమ గ్రామంలో భూలక్ష్మి, మాలక్ష్మి, బొడ్రాయి, పండుగ మంగళవారం గ్రామ ప్రజలతో, సామూహిక హోమం చేయు కార్యక్రమం నిర్వహించారు. గురువారం విగ్ర హ ప్రతిష్టాపన, శుక్రవారం బోనాలతో కార్యక్రమం పూర్తి అవుతుంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రజిత దేవేందర్రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రమా రవీందర్ గౌడ్ ,ఉప సర్పంచ్ రజిత తిరుపతి, గ్రామంలో గల అన్ని కులాల పెద్దమనుషులు మాజీ సర్పంచులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు పేదలకు సేవ చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

మానసిక వికలాంగులకు పేదలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరు ముందుండాలని ఫాదర్ జేరోమ్ అన్నారు. రాంపూర్ నందుగల జీవాధార కేంద్రం నందు ఫాదర్ జెరొమ్ అధ్యక్షతన మానసిక వికలాంగుల పండుగ నిర్వహించి పేదలకు మానసిక వికలాంగులకు ఆర్థిక సహాయం నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 16 ఏళ్లుగా మానసిక వికలాంగుల పండుగ నిర్వహిస్తూ మొదట నలుగురికి సహాయ సహకారాలు అందిస్తూ నేడు 168 మంది మానసిక వికలాంగులకు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆర్థికసహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. 38 గ్రామాల నుండి పిల్లలు వస్తారన్నారు. పేదలలో దేవుడిని చూడాలని ప్రతి ఒక్కరూ పేదలకు వికలాంగులకు సేవ చేయాలన్నారు. మదర్‌థెరిసా మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. పేదలకు మానసిక వికలాంగులకు సేవ చేయడంలో తాము ముందు ఉంటామని తెలిపారు. మానవసేవే మాధవసేవ ఆలోచన విధానంతో ప్రతి ఒక్కరు ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని లెంకలపల్లి లోని అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు స్థానిక యువకుడు గుండె యుగేందర్ పలకలు, వాటర్ బాటిల్ బహుకరించారు.మరికొందరుదాతలు ముందుకు వచ్చి అంగన్వాడీ కేంద్రానికి కావలసిన వస్తువులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ మోటాపోతుల నరేష్‌గౌడ్, అంగన్వాడీ టీచర్ ఆకుల సునీత, ఆయా గాదం రాజమ్మ ఆశ వర్కర్లు రాధా, గోపాల్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



నవతెలంగాణ-నడికూడ

మండలంలోని పలు గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పీఏసీఎస్ మాదారం చైర్మన్ నల్లేల లింగ మూర్తి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు కంఠాత్మకూర్, నర్సపల్లి, పులిగిల్ల, వరికోల్‌గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంపీపీ మచ్చా అనసూర్య రవీందర్, జెడ్పీటీసీ కోడెపాక సుమలత కరుణాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ లింగ మూర్తి మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండేందుకు గ్రామాల్లో కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కోఆర్డినేటర్ బొల్లి భిక్షపతి, మండల రైతు కో-ఆర్డినేటర్ సుదాటి వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు తిప్పర్తి సాంబశివరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, సీనియర్ నాయకులు పాడి ప్రతాపరెడ్డి, సాధు నిర్మల సమిరెడ్డి, సతీష్, పిఎసిఎస్ సీఈవో షరీఫోద్దిన్, డైరెక్టర్లు సతీష్‌రావు, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



నవతెలంగాణ-కాజీపేట

గ్రేటర్ వరంగల్ 62వ డివిజన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కల్వర్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. డివిజన్ పరిధిలోని సోమిడీ, హనుమాన్‌నగర్, ఎస్సీకాలనీ, విష్ణుపురి, యాదవనగర్‌లో పెండింగ్‌లో ఉన్న కల్వర్టు డ్రైనేజీ పను లను మంగళవారం ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డివిజన్లో పెండింగ్లో ఉన్న కల్వర్టు డ్రైన్ పనులను రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పనులు వేగవంతంగా నాణ్యతతో పూర్తి చేసి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. డివిజన్ అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ఆదర్శ డివిజన్ తీర్చిదిద్దరమే ధ్యేయంగా ముందుకు వెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఏఈ రామన్న, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజుయాదవ్, గుర్రపు కోటేశ్వర్, బోయినీ కుమార్ యాదవ్, బొంద్యల్, రడపక కిషన్, రమేష్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

క్రిమిసంహారక మందు సేవించి సర్పంచ్ మృతి



నవతెలంగాణ-పరకాల

కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన పరకాల మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, హైబత్‌పల్లి గ్రామసర్పంచ్ కంచ కుమారస్వామి (35) గడ్డి మందు సేవించి మృతిచెందాడు. ఎస్ఐ తెలిపిన కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పరకాల మండలం హైబత్‌పల్లి గ్రామ సర్పంచ్ కంచ కుమారస్వామితో ఇటీవల ఆయన సతీమణి గొడవపడి పుట్టింటికి వెళ్లిపోయింది. తనభార్యను తిరిగి రమ్మని ఏప్రిల్ 29న అత్తగారింటికి వెళ్లడంతో తను రానని తిరస్కరించడంతో అవమానంతో మనస్థాపం చెందాడు. జీవితంపైవిరక్తితో తనవ్యవసాయ పొలం వద్ద గడ్డిమందు తాగినట్లు పెద్దకొడుకు శ్రీనాథ్‌కు ఫోన్ చేశాడు. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే అపస్మారస్థితిలో పడి ఉన్న సర్పంచ్ కంచ కుమారస్వామిని హుటాహుటిన పరకాల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో మంగళవారం ఉదయం 5.45 గంటలకు మృతి చెందారు. మృతుడి తల్లి సాంబలక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కుమారస్వామికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సర్పంచ్ మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నిజాయితీ చాటుకున్న హోంగార్డు



నవతెలంగాణ-మట్టెవాడ

హడావిడిలో రైల్వేస్టేషన్‌కు బయలుదేరుతున్న ఒక వ్యక్తి చరవాణి కింద పడడంతో దానిని భద్రపరిచి తిరిగి పోగొట్టుకున్న వ్యక్తికి అందించి హోంగార్డు తన నిజాయితీని చాటుకున్నారు. కొత్తగూడెంకు చెందిన జోగు సందీప్ అను వ్యక్తి తన మోటార్ సైకిల్ మీద వరంగల్ రైల్వే స్టేషన్ నుండి హన్మకొండ బస్‌స్టేషన్‌కు వెళ్తున్న క్రమంలో పోచమ్మ మైదానం దగ్గర తన వివో సెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. వెంటనే అక్కడే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ప్రతాప్ పోగొట్టుకున్న సదరు వ్యక్తి వివరాలు తెలుసుకొని వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ చేతుల మీదుగా ఆ సెల్ ఫోన్‌ను మంగళవారం అప్పగించారు. ఈ సందర్భంగా నిజాయితీని చాటుకున్న హోంగార్డు ప్రతాప్‌ను ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బాబులాల్ అభినందించారు.

కేజీబీవీ వేలేరుని సందర్శించిన స్టేట్ టీం



నవతెలంగాణ-వేలేరు

కేజీబీవీ వేలేరుని స్టేట్ టీం మంగళవారం సందర్శించారు. సందర్శనలో సివిల్ వర్క్స్ ని పరిశీలించారు .కార్యక్రమంలో రాష్ట్ర జిఇసిఓ శిరీష, జిఇసిఓ రాధ, ఈఈ మధుసూదన్, డిఈ రవీందర్, ఏఈ కృష్ణకుమార్, ఎస్ఓ శ్రవంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల్లో స్తంభించిన పాలన





నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ ఉద్యోగాలు క్రమబద్ధీకరించాలని పలు డిమాండ్ తో కూడిన సమస్యలు పరిష్కరించాలని సమ్మెకు వెళ్లిన విషయం విధితమే. దీని ప్రభావం పంచాయతీల మీద పడి పంచాయతీ పాలనలు స్తంభించిపోయాయి. గ్రామాల్లో జనన మరణ, వివాహ ఇతరత్రా ధ్రువపత్రాల జారీ విషయంలో గ్రామ ప్రజలు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించి వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న మల్టీపర్పస్ ఉద్యోగులు మండల అధ్యక్షులు కాసుయాకయ్య ఆధ్వర్యంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు మం గళ వారం మద్దతుగా నిలిచారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెకు వెళ్లడంతో పల్లెలో పచ్చదనం కరువైందని, పారిశుద్ధ్యం లోపించిందని, గ్రామాలలో అనేక సమస్యలు పేరుకపోయాయని మల్టీ పర్పస్ సిబ్బంది పేర్కొన్నారు.

ప్రభుత్వం స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలను గుర్తించి వారి సమస్యలను వెంటనే పరిష్కరించి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మెలో నిరవధిక సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అంబటి వరుణ్‌కుమార్, భూక్యసుధాకర్,కాసులరాంబాబు, హుస్సేన్, యుగంధర్, బైరు సోనీ, బత్తినిఉష ,చిట్టె హైమ, దివ్య, ఆబేధబేగం, కారోబార్‌లు రాములు, కత్తి కుమారస్వామి, సందీప్, రమేష్ తో పాటు తదితర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు .

పర్వతగిరి : సీఎం కేసీఆర్ జీ కష్టపడి సంపాదించిన నౌకరిలో కష్టపడి పనిచేస్తున్నామని, ఇప్పటికైనా మా గోడువిని మా గోస తీర్చి మా జీవితాల్లో వెలుగులు నింపాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వేడుకున్నారు.

పర్వతగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట మంగళవారం 5వ రోజు శాంతియుత ధర్నా నిర్వహించారు. మా ఉద్యోగాలకు వెంటనే భద్రత కల్పించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షుడు ఎండి.మోయిన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, రెగ్యులరైజ్ కోసంఆశగా ఎదురుచూస్తున్నామని, కష్టపడి ఉన్నత చదువులు చదివి గ్రామాలకు సేవ చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని, తెలంగాణ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల అసోసియేషన్ ప్రతిపాదనలన్నింటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ శాంతియుత నిరసన కార్యక్రమానికి ఈ కార్యక్రమంలో ఆ సంఘం ప్రధాన కార్యదర్శి జి.సంతోష్, ఉపాధ్యక్షులు బి.చిరంజీవి, బి రాజు పలు గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతుల వరిధాన్యాన్ని సత్వరమే కొనుగోలు చేయాలి

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ప్రతినిధుల బృందం



నవతెలంగాణ-పర్వతగిరి

యాసంగిలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని తక్షణమే మద్దతు ధరతో కొనుగోలు చేసి ఆదుకోవాలని సామాజిక ఆర్థిక విశ్లేషకులు ప్రొఫెసర్ మరింగంటి యాదగిరాచార్యులు, ఏఐకెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపురమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రాచర్ల బాలరాజు, తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.అఖిల భారత రైతు సమైక్య (ఏఐకెఎఫ్), అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్), తెలంగాణ రైతు సంఘం ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పర్వతగిరి మండలం లోని కొంకపాక, గోపనపల్లి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం వారు సందర్శించి, ధాన్యం కొనుగోలు పరిస్థితి, రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రచార ఆర్భాటంతో రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాటు చేసి కుంటున్నట్లుఅధికార యంత్రాంగం చెబుతు న్నారని కానీ ఆచరణలో అందుకు పూర్తివిరుద్ధంగా రైతుల వరిధాన్యాన్ని కొనుగోలు చేసే కేంద్రాల్లో కనీస వసతులు కూడా లేవని ఏర్పాటు చేసి మూడురోజులు దాటిన ఒక్కకిలో కూడా కొనుగోలు చేయలేదని కనీసం రైతులకు కావాల్సిన పరదాలు సైతం ఇవ్వలేదన్నారు. దీంతో అకాల వర్షాలతో ధాన్యం తడుస్తున్నదని కొంతమంది రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి 20 రోజులు దాటినా కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం 18 లోపు ఉన్న టోకెన్స్ గోనె సంచులు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని స్థానిక సెంటర్లలో ఉండాల్సిన సిబ్బంది సైతం అందుబాటులో లేరని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో భయాందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించి రైతులకు టోకెన్లు అందించి గోనె సంచులను సరఫరా చేసి సకాలంలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి.ఇస్మాయిల్, ప్రజాసంఘాలు, రైతు సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అత్యాచారం కేసులో నిందితుల అరెస్ట్ : ఏసీపీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఓ మహిళను బెదిరించి బలవంతంగా అత్యాచారంచేసిన ఐదుగురు నిందితులను ఏనుమాముల పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం ఏనుమాముల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మామునూరు ఏసీపీ కృపాకర్ వివరాలు వెల్లడించారు. వరంగల్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన ఓ వివాహిత గత నెల 20న పని నిమిత్తం అదే గ్రామానికి చెందిన రేవతి అనే మహిళతో కలిసి ఆరేపల్లికి వెళ్ళగా అక్కడ రేవతికి తెలిసిన ములుగుజిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన సంపంగి రవి అనే వ్యక్తి కారులో వచ్చి ఇద్దరిని ఎక్కించుకొని వెళ్ళాడు. కొంత దూరం వెళ్ళాక రేవతి కారులో నుండి దిగిపోయింది. తర్వాత కొంత దూరం వెళ్ళాక మరో ముగ్గురు వ్యక్తులు కారులో ఎక్కారు. వీరు అయిదుగురు వ్యక్తులు సదరు మహిళలను బెదిరించిబలవంతంగా మేడారం అడవి ప్రాంతంలోకి తీసుకెళ్లారు. అందులో ముగ్గురు వ్యక్తులు ఆమెపై అత్యాచారం చేయగా మిగతా ఇద్దరు వ్యక్తులు వీరికి సహకరించారు. సదరు మహిళా నన్ను వదిలేయండి అని ప్రాధేయపడగా జరిగిన విషయంఎవరికైనా చెబితే చంపుతామని బెదిరించి వరంగల్ వైపు వచ్చే బస్సు ఎక్కించారు. మహిళ ములుగు రోడ్డు వద్ద దిగి తన భర్తకు ఫోన్‌చేయగా ఆయన ఇంత ఆలస్యం ఎందుకుఅయిందని గద్దించగా ఆమె భయపడి కరీంనగర్‌లోని తన తల్లి ఇంటికి వెళ్లింది. జరిగిన విషయం గత నెల 29న ఏనుమాముల పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా నిందితుల కోసం గాలించి మంగళవారం వారిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన నిందితుల్లో ములుగు జిల్లా జంగాలపల్లి కి చెందిన సంపంగి రవి, చల్వాయి ప్రాంతానికి చెందిన దున్నపోతుల నాగరాజు, హనుమకొండ ప్రాంతానికి చెందిన బొంతు లక్ష్మణ్, ములుగు జిల్లా జంగాల పెళ్ళికి చెందిన అలకుంట్ల రమేష్ వర్ధన్నపేట మండలం ఫిరంగి తండకు చెందిన ఓర్సు సుధాకర్‌లో ఉన్నారు. సమావేశంలో ఏనుమాముల సీఐ మహేందర్ పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు వారోత్సవాల అవగాహన సదస్సు



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం పర్వతగిరి విద్యుత్ ఏడిఈ చంద్రమౌళి అధ్యక్షతన విద్యుత్ వినియోగదారులకు,సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీ.ఈ బిక్షపతి మాట్లాడుతూ వర్షాలు, భారీ గాలుల కారణంగా విరిగిన విద్యుత్ స్తంభాలను, తెగిపడిన విద్యుత్ తీగలను ముట్టుకోవడం వలన విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారని, పై వాటిని గమనించిన వెంటనే సమీపంలోని విద్యుత్ అధికారికి తెలియజేయాలని, సంబంధిత విద్యుత్ సిబ్బంది వీటిని వెంటనే సరిచేస్తారని తెలిపారు. అలాగే వివిధ రకాల వ్యవసాయ పంపుసెట్టను వినియోగించినప్పుడు కరెంటు మోటార్ల ఫుట్ వాల్వులు, సర్వీస్ వైర్లకు ఇమ్యులేషన్‌సరిగా లేకపోవటం కారణం గా విద్యుత్ ప్రసారం తో పలు ప్రమా దాలు జరుగుతున్నాయని అన్నారు. పర్వతగిరి విద్యుత్ ఏడిఈ చంద్రమౌళి మాట్లాడుతూ విద్యుత్ వాడకంలో తగిన మెళుకువలు, జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా రక్షించుకోవచ్చని తెలిపారు. అత్యవసర సమయం టోల్‌ఫ్రీ 18004250028 హెల్ప్ లైన్ నెంబర్ ను వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పర్వతగిరి, ఏనుగల్ సబ్ స్టేషన్ ఏ ఈ రవి,పర్వతగిరి, పర్వతగిరి పంచాయతీ కార్యదర్శి రఘు, విద్యుత్ సిబ్బంది పర్వీన్, వినియోగ దారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూకబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీకి ఫిర్యాదు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నా భూమిని కబ్జా చేసి అక్రమంగా నిర్మాణం చేస్తున్న వారితోపాటు అతనికి సహకరిస్తున్న హసన్‌ప ర్తి పోలీసులపై చట్టపరమైన చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితుడు ఆమంచ శ్రీనివాస్ మంగళవారం వరంగల్ నగరపోలీసు కమిషనర్ రంగనాథ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన తన వినతిపత్రంలో తనకు జరిగిన అన్యాయాన్ని వివరించారు. బాధితుడి కథనం ప్రకారం హన్మకొండలోని హనుమాన్‌నగర్‌కు చెందిన ఆమంచ శ్రీనివాస్ తండ్రి నర్సింహ రాములు హోటల్‌లో పనిచేస్తూ హసన్‌పర్తి రెవెన్యూ శివారు సర్వే నెం.140-ఎ లో 363 చదరపు గజాల విస్తీర్ణం గల భూమిని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా 18 సంవత్సరాల క్రి తం కొనుగోలు చేశాడు. గత 18 సంవత్సరాల నుంచి ఆ స్థలాన్ని కాపాడుకుంటూ వస్తుండగా హన్మకొండ గోపాలపూర్ గ్రామానికి చెందిన చింతలపాణి వేణుగోపాల్‌రెడ్డి ఆ స్థలంపై కన్నేసి కబ్జా చేస్తున్నట్లు బాధితుడు ఆరోపించాడు.

ఈ క్రమంలోనే 140 సర్వే నెంబర్ పక్కనే ఉన్న 168 సర్వే నెంబర్‌లోని కుడా లేవుట్ ప్లాట్ నెంబర్ 46లో గల 240 చదరపు గజాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ద్వారా కొనుగోలు చేసి ఆ స్థలాన్ని 120 చదరపు గజాల విస్తీర్ణం గల రెండు ప్లాట్లుగా విభజించి తన సర్వే నెంబర్ 140-ఎ లో గల 130 చదరపు గజాల విస్తీర్ణం గల స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేస్తున్నట్లు బాధితుడు ఆవేధన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా సర్వే చేయించి హద్దులు నిర్ధయించుకోవాలని తెలపడంతో సర్వే చేసిన అధికారులు సర్వే చేసి 140 సర్వే నెంబర్ హద్దులు నిర్ధయించినట్లు బాధితుడు తెలిపారు. దీంతో కబ్జాదారుడు నాది కుడా లేఅవుట్ ప్లాట్ అంటూ ఎంత చెప్పినా వినకుండా తన స్థలాన్ని కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టడంతో పోలీసులకు 100 డయల్ ద్వారా ఫిర్యాదు చేయగా తనకు న్యాయం చేయకపోగా హసన్‌పర్తి పోలీసులు తన డాక్యుమెంట్లను పరిశీలించకుండానే దౌర్జన్యంగా తనను, తన భార్యను పోలీసు స్టేషన్‌కు పిలిపించి శనివారం రోజు 12 గంటల పాటు పోలీసు స్టేషన్‌లోనే నిర్భందించి బెదిరింపులకు పాల్పడినట్లు బాధితుడు శ్రీనివాస్ తన గోడును వెల్లబోసుకున్నాడు. మండల సర్వే అధికారులు సర్వే రిపోర్టు చేసి హద్దులు నిర్ధయించినప్పటికి కబ్జాదారుడు ఆవేమి పట్టించుకోకుండా తనది కుడా లేఅవుట్ ప్లాట్ అంటూ 140-ఎ సర్వే నెంబర్‌లోని 130 చదరపు గజాల స్థలాన్ని కబ్జా చేయడమే కాకుండా పోలీసులతో బెదిరింపులకు పాల్పడుతూ ఇబ్బదులకు గురిచేస్తున్న కబ్జాదారుడిపై అతనికి సహకరిస్తున్న పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని బాధితుడు ఆమంచ శ్రీనివాస్ వరంగల్ నగర పోలీసు కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి..!!



నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని ధర్మ రావు పేట గ్రామ శివారులో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్న ఫంక్షన్ హాల్ యజమానిపై సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఫంక్షన్ హాల్ యజమాని నిర్మాణ పనులు మొదలుపెట్టి గత నాలుగు నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిబంధన ప్రకారం వ్యవసాయ భూమిలో కడుతున్న ఫంక్షన్ హాల్ కి మొదటగా తాసిల్దార్ ఆఫీస్ నుండి నాలా తీసుకోవాల్సి ఉంటుంది. కానీ యజమాని ఇవేమీ పట్టనట్టుగా ఏకంగా నిర్మాణం మొదలుపెట్టి ఫంక్షన్ హాల్ చివరి దశ వరకు ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించడం గమనార్హం. జీవో నెంబర్ 168 ప్రకారం సూచించిన పలు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా సమర్పించి డిస్టిక్ ప్లానింగ్ ఆఫీసర్ ద్వారా అనుమతి పొందిన అనంతరం గ్రామపంచాయతీ నుండి అనుమతులు పొందాల్సి ఉంటుంది. కానీ ఇంతవరకు ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎటువంటి అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపట్టడం పలువురు గ్రామస్తులను ఆలోచింపచేస్తుంది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి అనుమతులేని లేకుండా నిర్మాణం చేస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. అక్రమ నిర్మాణ పనులపై ధర్మరావుపేట పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌ని వివరణ కోరగా అనుమతుల్లేకుండా ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు చేస్తుండడం వాస్తవమేనని, గ్రామపంచాయతీ అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని గత వారంలో యజమానికి నోటీసు జారీ చేశామని తెలిపారు. నిర్మాణ పనులు వ్యవసాయ భూముల్లో జరుగుతుండడంతో తహశీల్దార్ కార్యాలయం నుండి నాలా, ప్లానింగ్, తదితరదరఖాస్తులు సమర్పించాలని కోరడం జరిగిందని తెలిపారు.

డీలర్లకు ఎల్లవేళలా అండగా ఉంటా

తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ-వరంగల్

ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్,డీలర్లకు ఎలాంటి సమస్యలు ఉన్న తన దష్టికి తీసుకువస్తే ఎల్లవేళలా అండగా ఉంటానని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేన నరేందర్ అన్నారు. వరంగల్ జిల్లా ఫెర్టిలైజర్స్,పెస్టిసైడ్, సీడ్స్‌డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కి సన్మాన కార్యక్రమం నియోజకవర్గంలోని స్టేషన్‌రోడ్ సాయికన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కి గజమా లతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి అతిథిగా తెలంగాణ రాష్ట్ర రైతుఋణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. తదనంతరం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఫెర్టి లైజర్స్,పెస్టిసైడ్, సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ వారి కష్ట నష్టాల్లో చేదోడు వాదోడు ఉంటానని గతంలో వారి సమస్య లను తన దష్టికి తీసుకొచ్చారని తప్పక ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపు తామన్నారు.

ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్న ఫంక్షన్ హాల్‌కి రూ.38 లక్షల నిధులు కేటాయించడం జరిగిందని, ఫంక్షన్‌హాల్ అభివృద్ధికి మరిన్ని నిధులు కావాలని కోరారు. తప్పకుండా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.స్టేషన్ రోడ్ సుందరీకరణలో భాగంగా సైడ్‌ఫుట్‌పాత్, లైటింగ్స్ ఏర్పాటు అతి త్వరలో పూర్తి అయ్యే విధంగా చూస్తానని ఎమ్మెల్యే తెలిపారు.డీలర్లకు ఎలాంటి సమస్యలున్నా తనను సంప్రదించాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు ఋణ విమోచన చేర్మెన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల సమస్యలతో పాటు ఫెర్టిలైజర్స్ డీలర్స్ సమస్యలు సైతం తీర్చేగొప్ప నాయకులు నన్నపునేని నరేందర్‌ని ఇప్పటికి ఈ అసోసియే షన్ భవనానికి రూ.40లక్షలు కేటా యించారని మరిన్ని నిధులు కేటాయిస్తానని తనకు చెప్పారని తన గొప్ప మనసుతో మనకు ఇంత చేస్తున్న నాయకుడికి అండగా ఉండాలని చైర్మన్ కోరారు.

సాగుదారుల కుటుంబం యూనిట్‌గా

రైతు భీమాను అమలు చేయాలి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

వ్యవసాయ పంటల సాగు దారుల కుటుంబాన్ని యూనిట్ గా తీసుకొని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చంద్రావు డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో, ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఆవుల ఐలమ్మ ,మహిళా రైతు కుటుంబాన్ని తెలంగాణ రైతు సంఘం ప్రతినిధి వర్గం పరామర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ మోర్తాల చంద్రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు పెట్టుబడి సహాయం అందించే రైతుబంధు పథకాన్ని, రైతు బీమా పథకాలను అమలు చేస్తున్నామని, ఇది రైతాంగానికి ఎంతో మేలు చేకూరుస్తుందని మహా ప్రచారం చేస్తున్నారు. వాస్తవాన్ని పరిశీలించినప్పుడు పథకాలు మంచివి అయినప్పటికీ, రైతాంగానికి లాభాలే చేకూర్చినట్లయితే, రైతు ఆత్మహత్యలు ఎందుకు ఆగడం లేదో, ఈ ప్రభుత్వం గుర్తించాన్నారు. సాగుదారుల కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకొని వయసుతో సంబంధం లేకుండా వ్యవసాయ పనులు చేస్తున్న వారు ఎవరు చనిపోయినా రైతు బీమా వర్తించే విధంగా చట్టం రూపొందించి అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం డిమాండ్ చేస్తుందన్నారు.


సాగుకు ముందు భూమిని సేద్యం చేస్తున్న నుండి మొదలుకుంటే విత్తనము సస్యరక్షణ, చర్యలు, సాగునీరు, పెట్టుబడి, సహాయము, పంట అమ్మకం వరకు, అన్ని పనులను కలిపి తెలంగాణ రాష్ట్రానికి నూతన వ్యవసాయ విధానాన్ని రూపకల్పన చేసి, రైతుకు ఆర్థిక భరోసాని ఇవ్వగలిగే విధంగా నూతన విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ పరామర్శించిన బృందంలో యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్‌రాజేష్‌నాయక్, నాయకులు రాకేష్, పెద్దరాజు, మహేష్, రాజు, ఆవుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి చెందారు. మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గాజుల ఐలయ్య (50) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని రైతుబంధు మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, బ్యాంకు డైరెక్టర్ ముప్పు మహేందర్ తదితరులు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.





ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడిగా పట్ల మధు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా ఎస్‌ఎఫ్‌ఐ నూతన అధ్యక్షుడిగా పట్ల మధుని నియమించినట్లు ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎల్ మూర్తి తెలిపారు. గత నెల 29,30 తేదీలలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్లీనరీలో నూతన జిల్లా అధ్యక్షుడిగా పట్ల మధును ఎన్నుకున్నట్లు మూర్తి తెలిపారు. ఈ జిల్లాలో విద్యార్థుల పరిష్కారం కోసం మధు ఉద్యమాలను నిర్వహిస్తూ, పోరాటాలు చెస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పట్ల మధు మాట్లాడుతూ ఈ జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను ఏకం చేసి, ఉద్యమాలు చెస్తానని అన్నారు. ఎన్నికకు సహకరించిన ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి మురళీధర్ రెడ్డి

నవతెలంగాణ-చిన్నగూడూరు



18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకొని కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ మండల నాయకులు మూల మురళీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎంపీటీసీ మమతా శ్రీను కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో గంగన్న, వార్డు సభ్యులు మల్లయ్య, డాక్టర్ శివకుమార్, సూపర్వైజర్, ఏఎన్‌ఎం, అంగన్వాడి టీచర్లు, ఆశాలు గ్రామస్తులు పాల్గొన్నారు.



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి : సీపీఎం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలని పాలకుర్తి మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, చిట్యాల సోమన్న డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని దర్దేపల్లి గ్రామంలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు సెంటర్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడారు. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యం తడిసిందని, తేమ పేరుతో కొర్రీలు పెట్టకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కాంటాలు అయ్యేవరకు ధాన్యం పై కప్పుటకు రైతులకు సరిపడా టార్పిన్లు వెంటనే అందజేయాలని వారు కోరారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఇస్తానన్న ఆర్థిక సహాయం వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో ముసుగు ఇంద్రారెడ్డి, వేల్పుల కొమురయ్య, ఎల్లయ్య, బిక్ష నాయక్, గోనే పద్మ,పుష్పమ్మ, భూక్యా సరోజన, చందర్, దేవా, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలి

నవతెలంగాణ-చిన్నగూడూరు



గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది అందరికీ ఉద్యోగ భద్రత, బీమా సౌకర్యం కల్పించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో మంగళవారం ఎంపీడీవో శ్యాంసుందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారోబార్లు, బిల్ కలెక్టర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రత్యేక హోదా కల్పించి కనీస వేతనం రూ.21,500 ఇవ్వాలని కోరారు. సఫాయి, పంపు అసిస్టెంట్లు, ఎలక్ట్రిషన్, ట్రాక్టర్ డ్రైవర్ల కనీస వేతనం రూ.15,500 ఇవ్వాలని కోరారు. గ్రామ పంచాయతీ నిధుల నుండి కాకుండా నేరుగా వేతనాలను ప్రభుత్వమే సిబ్బంది అకౌంట్‌లలో జమ చేయాలని కోరారు. గ్రామపంచాయతీ సిబ్బంది ప్రమాదవశాత్తు మరణించినట్లయితే 10 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల నిరవధిక సమ్మె చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బాబు, కార్యదర్శి అర్జున్, సభ్యులు ఉపేంద్ర చారి, గోపి, మంగ్య, వాసు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల వద్దకు ఆర్టీసీ : డీపో మేనేజర్ శ్రీనివాసరావు

నవతెలంగాణ-తరిగొప్పుల



ప్రజల వద్దకు ఆర్టీసీ సేవలు అందిస్తుందని వరంగల్-1 డిపో మేనేజర్ శ్రీనివాస రావు అన్నారు. మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో సర్పంచ్ అర్జుల రమా సంపత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం భద్రతతో కూడిన ప్రయాణమని వరంగల్ రీజినల్ ఏరియాలో 85 కొత్త బస్సులను ప్రవేశ పెట్ట డం జరిగిందని, స్కూలు పిల్లలకు ఉచిత పాసులు కాలేజీ పిల్లలకు10శాతం, వికలాంగులతో 50శాతం రాయితీ పాసులు అందజేయడం జరుగుతుందని, డయాలసిస్ పేషెంట్లకు ఉచిత ప్రయాణం పెళ్లిళ్లకు శుభకార్యములకు అడ్వాన్స్ లేకుండా బస్సులను అద్దెకిస్తున్నామని, అలాగే తిరుపతి శ్రీవారి దర్శనానికి శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శన టికెట్ సదుపాయం ఆర్టీసీ కల్పిస్తుందని ఈ సౌకర్యాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హలాం, ప్యాక్స్ డైరెక్టర్ పాండ్యాల రమేష్, ప్రజలు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జిగా సాయికుమార్

నవతెలంగాణ-బయ్యారం



బీఎస్పీ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జిగా బచ్చలి సాయికుమార్‌ను నియమిస్తున్నట్లు ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ బీఎస్పీ బహుజనుల అభ్యున్నతి అభివృద్ధి కొరకు పాటుపడే పార్టీ అని అన్నారు. బీఎస్పీ అధికారంలో వస్తే రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కొరకు పనిచేస్తుందన్నారు. రాబోయే కాలంలో బహుజన రాజ్యం వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఇల్లందు గడ్డమీద నీలిజెండా ఎగురుతుందని చెప్పారు. సాయికుమార్ నియమించడం చాలా సంతోషమన్నారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పార్టీని ముందుకు తీసుకెళ్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్త వినయ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాస రావు, మండల నాయకులు నరేష్, వాసు, లోకేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి వైద్య ఉద్యోగుల పాలాభిషేకం


నవతెలంగాణ-తొర్రూరు



కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసినందుకు మంగళవారం తొర్రూర్ డివిజన్‌కి చెందిన వైద్య ఉద్యోగులు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ నందు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 సంవత్సరముల వెట్టి చాకిరి నుంచి విముక్తి చేసిన మా కుటుంబాల్లో వెలుగు నింపినందులకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కెసిఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఉద్యోగులు సుంకర శ్రీనివాస్, బెల్లంకొండ కృష్ణమూర్తి, మిట్టకోల సత్యనారాయణ, జాటోతు హేమ నాయక్, గూగులోత్ వీరన్న, తల్లాడి చలపతి, ఫార్మసిస్ట్ మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ శరత్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలి

నవతెలంగాణ-పెద్దవంగర



కేసీఆర్ ప్రభుత్వ పథకాలపై కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం చేపట్టాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. మంగళవారం మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, మండల సోషల్ మీడి యా అధ్యక్షుడు ఎర్రసాని రామూర్తి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కేంద్రం లో నిర్వహించిన యూత్, సోషల్ మీడియా నాయకుల సమావేశానికి తరలివెళ్లే వాహనాలకు వారు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడు తూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతీ గడపకు చేరుతున్నా యని తెలిపారు. పార్టీ బలోపేతంలో యూత్, సోషల్ మీడియా పాత్ర ఎంతో కీలకం అన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు పని చే యాలన్నారు. రాబోయే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మె జారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పెద్దవంగర సర్పంచ్ వెనుకదాసుల లక్ష్మి, మండల విద్యార్థి సెల్ అధ్యక్షుడు పానుగోత్ ప్రదీప్, నియోజకవర్గం సోషల్ మీడియా కోఆర్డినేటర్ మైలపాక అనిల్, చిన్నావంగర రైతు కోఆర్డినేటర్ పాకనాటి ఉపేందర్ రెడ్డి, మండల రైతు సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ గోపాల్, బీఆర్‌ఎస్ నాయకులు గాజుల ప్రసాద్ రావు, కేశబోయిన సుభాష్, దేశెట్టి మహేష్, బొల్లు కుమార స్వామి, బొమ్మెర నగేష్, దంతాళాపెల్లి సోమేశ్వర్, గిరగాని రవి, పోతుగంటి ప్రవీణ్, గట్ల సాయి, దంతలపెల్లి నగేష్, చెరుకు యాకయ్య, ఓరుగంటి మహేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఐదవ రోజుకు చేరిన జేపీఎస్‌ల సమ్మె







నవతెలంగాణ-తొర్రూరు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గత నాలుగు రోజులుగా రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డివిజన్‌లోని ఏడు మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొని నిరసన తెలియజేసి, వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ విగ్రహంనుండి గాంధీ సెంటర్, అన్నారం రోడ్డు, బస్టాండు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారంగా చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. తొర్రూరు డివిజన్లోని తొర్రూరు, పెద్దవంగర, చిన్న గూడూరు, నెల్లికుదురు,దంతాలపల్లి,నర్సింహులపట,మరిపెడ మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు జక్కుల నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్రు పరమేశ్వర్‌లు మాట్లాడారు. తెలిపారు. ప్రతీ సంవత్సరం కనిష్టంగా 3, గరిష్టంగా 14 అవార్డులు తెచ్చి పెడుతున్నామని, అలాంటి మమ్మల్ని మా ప్రొబేషన్ 4 సంవత్సరాలు పూర్తైన కూడా క్రమబద్ధీకరించకుండా మాకు రావాల్సిన బెనిఫిట్స్ కల్పించకుండా ప్రభుత్వం ఇబ్బందికి గురిచేస్తుందని ఆరోపించారు. ఇప్పటి వరకు చనిపోయిన (38మంది) మా మిత్రుల కుటుంబాలకు న్యాయం,పరిహారం, కారుణ్య నియామకాలు జరిగేవని తెలిపారు. మమ్మల్ని రోడ్డు మీద కూర్చునే విధంగా చేసిందని, జెపిఎస్, ఓపిఎస్‌లను రెగ్యులర్ చేసి మా 4 సంవత్సరాల ప్రోబేషన్‌ను సర్వీసులో కలుపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల అధ్యక్షులు దేవయ్య, రాజేశ్వర్, వినోద్, శ్రీకాంత్, మధు, నరేష్, నాగార్జున, లెనిన్, మౌనిక, వీరన్న, మహేష్, సాత్విక్, పావని, శ్రావణి, ఉష, జానీ, గీత, సుమన్ పాల్గొన్నారు.

బయ్యారం :జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే క్రమబద్ధీకరించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు బానోత్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపి వారు మాట్లాడారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే క్రమబద్ధీకరించాలని, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఉసురు కెసిఆర్ ప్రభుత్వానికి తప్పక తగులుతుందన్నారు. తమ డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా పలు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించక పోతే కెసిఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యాదర్శి గట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : ఇచ్చిన హామీ ప్రకారం మాట నెరవేర్చాలని కోరుతూ జేపీఎస్ఎల్ చేపట్టిన సమ్మె మంగళవారం నాటికి 5వ రోజు చేరింది ఐదవ రోజు జేపీఎస్‌ల నిరసన కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ డివిజన్‌లో వివిధ మండలాల నుండి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుతో గూడూరు మండల కేంద్రంలో ర్యాలీ అనంతరం ప్రధానకూడలివద్ద మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గూడూరు మండలతో పాటు వివిధ మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-బయ్యారం



అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వడగళ్ల వానతో రైతులు సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, మిర్చి, అపరాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న ఇళ్లకు పరిహారం చెల్లించాలని, విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగి రోడ్లు సైతం దెబ్బ తిన్నాయని, వాటిని వెంటనే తొలగించి మరమ్మతులు చేయించాలని కోరారు. కలెక్టర్ ఆధ్వర్యంలో పంట నష్టం లెక్కించి వెంటనే పరిహారం అందించి రైతన్నలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలం కేంద్రంలోని గ్రామ పంచాయతీ వద్ద ప్రీతీ కిడ్నీ సెంటర్, జనగామ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షురాలు, ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇంత మంచి కార్యక్రమాన్ని లింగాల ఘనపురం మండలం కేంద్రంలో ఏర్పాటు చేసినందుకు డాక్టర్ ప్రీతీ, డాక్టర్ నిశాంత్ కుమార్‌లను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాన్ని లింగాలఘనపురం మండలంలోని అన్ని గ్రామాలలో కూడా ఏర్పాటు చేసి ఆర్థిక కారణాల వల్ల ప్రైవేట్ హాస్పిటల్స్‌కి వెళ్లలేని పేద ప్రజలకు మెరుగైన సలహాలు సూచనలు అందించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాదం విజయ మనోహర్, ఎంపీటీసీ కేమిడి భిక్షపతి, గ్రామ ఉప సర్పంచ్ కేమిడి కవిత వెంకటేష్, పీహెచ్‌సీ డాక్టర్ కరుణాకర్, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,వార్డు మెంబర్ వేముల శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ నీలం మోహన్, నీలం ఆగయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచుతున్న రాష్ట్ర ప్రభుత్వం

బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్

నవతెలంగాణ-దేవరుప్పుల



అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంతో ఇబ్బందులు పడుతున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం నట్టేట ముంచేసిందని బీజేపీ కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని సీతారాంపురం, మొన్నహాడ్ గ్రామంలో ఐకేపీ సెంటర్‌లను మంగళవారం ఆయన సందర్శించి రైతులకు అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో కేసిఆర్ సర్కారు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని ఆరోపించారు. మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయకుండా ఉద్దేశ పూర్వకంగా జాప్యం చేస్తూ రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 2060 రూపాయలు మద్దతు ధర అందకుండా రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభ్యులు, మంత్రులు,బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు కుట్రలకు పాల్పడుతున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లేగ రామ్మోహన్ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటింటి జగన్మోహన్ రెడ్డి,ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి, జనగామ జిల్లా కిసాన్ మోర్చా ఇంచార్జి రంగారెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్,కో కన్వీనర్ సుంకరనేని కోటేశ్వరు,జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, దుబ్బ రాజశేఖర్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి చింత సృజన్ కుమార్, జిల్లా కార్యదర్శి సోమన్న, మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి,పల్లె కుమార్, పులిగిళ్ళ ఉపేందర్, పాలకుర్తి మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, రాజోజు నరసింహ చారి, బస్వ భాస్కర్, రుద్రోజు ఉప్పలయ్య, దుయేటి వినోద్, కె.భాస్కర్, టి.అనిల్,పెద్ది యాకన్న, పెద్ది కొండయ్య, కె.రమేష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల నిరసనలు





నవతెలంగాణ-గార్ల

డ్వాక్రా గ్రూపుల పొదుపు సంఘాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న వివోఏల సమస్యలను ప్రభుత్వం ఇకనైనా పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వివోఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభలు డిమాండ్ చేశారు.వివోఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 16వ రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణ పురవీధులలో బతుకమ్మలతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక నెహ్రూ సెంటర్‌లో బతుకమ్మలతో పాట లతో ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ నత్యాలు చేశారు. ప్రభుత్వం వివోఏల కు నెలకు 26 వేల రూపాయలు చెల్లించాలని, ఇన్సూరెన్స్, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ నెల 3న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరగనున్న వంటావార్పును జయప్రదం చేయాలని కోరారు.ఈ సమ్మెకు తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మాళోత్ శాంతి కుమార్, భూక్య హరి నాయక్, న్యూడెమోక్రసి మండల కార్యదర్శి జడ సత్య నారాయణ, నాయకులు గౌని భద్రయ్య, మహేష్‌లు సంఘిబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, వివోఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.ఉమా,వివోద, సురేష్, జ్యోతి, కల్పన, సరోజిని, సునీత, అరుణ,వీరలక్ష్మి,లక్ష్మీ తదితరులు ఉన్నారు.

వివోఏల భారీ ప్రదర్శన ర్యాలీ...

బయ్యారం :తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న వివోఏలు మంగళవారం 16వ రోజు మండల కేంద్రంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టి సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఏల సంఘ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి

కొత్తగూడ : వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మెకు మంగళవారం సర్పంచ్ రణధీర్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏలు సమ్ములాల్, గణపతి, వాసం సురేష్, బోడ ఈర్య, బొల్లు అశోక్, బుచ్చిరాములు పాల్గొన్నారు.



రైతుల అండగా బీజేపీ : శ్రీధర్ రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రైతులను నిండా మోసం చేసిందని రైతు ప్రభుత్వంలో చెప్పుకునే టీఆర్ఎస్ పార్టీ రైతుల నడ్డివిరిచేస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రైతుల కష్టాలు తీరుతాయని ఆశపడ్డ రైతులను కేసీఆర్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ప్రజలపై రైతులపై మోయరాన్ని భారాలను మోపాయని ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడాలని నష్టపోయిన రైతాంగానికి నేటికీ ఎకరానికి 10వేల రూపాయలు ఇస్తానని ప్రజలకు ఆశ చూపి నేటికీ వారి ఖాతాలో డబ్బులు పడలేదని చేశారు. ఏది ఏమైనా రైతులకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని రైతుల పక్షాన ప్రభుత్వంపై పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జగన్మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి, రంగారెడ్డి, శ్రీమాన్. సోమన్న, ఉపేందర్, కనకయ్య, సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు గీతబంధు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-దంతాలపల్లి

కల్లుగీత కార్మికులకు గీత బంధు ఏర్పాటు చేయాలని ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని గీత కార్మికులకు సంక్షేమ పథకాలు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంవి రమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం దంతాలపల్లి, బీర్శెట్టిగూడెం, దాట్ల, రేపోని, లక్ష్మీపురం, కుమ్మరికుంట్ల, గ్రామాల్లో కల్లు గీత కార్మిక సంఘం జండగద్దెలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా గీత కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగి చనిపోయిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరారు. పాపన్నగౌడ్ కేవలం ఒకగౌడ కులానికి చెందిన వ్యక్తి కాదని ఆయన అన్ని వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని అన్నారు. ఢిల్లీ నుండి గోల్కొండ కోట వరకు అద్భుత విజయాన్ని సాధించి చరిత్రలో ఒక గొప్ప వీరుడిగా నిలిచారని ఆయన కీర్తించారు. ఆయన వీరత్వం అందరికీ ఆదర్శం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గీత కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య సలహాదారు గునిగంటి మోహన్, రాష్ట్ర కార్యదర్శి తండా చిన్న రాములు, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాముగౌడ్, గుండ గాని లింగయ్య, మండల అధ్యక్షుడు గండి వెంకట నారాయణగౌడ్, కొత్త అత్తయ్యగౌడ్, తండా రాములు, ఉడుగుల సుధాకర్‌గౌడ్, యాదయ్య రమేష్ ఉప్పలయ్య, అవిలయ్య, సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.



అందని ఆసరా..? ఎదురుచూస్తున్న ఆశావహులు..?

ఐదు సంవత్సరాలుగా ఎదురుచూపులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ ప్రభుత్వం 2018 సాధారణ ఎన్నికల సందర్భంగా 57 సంవత్సరాలు నిండిన పౌరులందరికీ ఆసరా పెన్షన్ ఇస్తానని ప్రకటించింది.ఎన్నికల అనంతరం కొద్ది రోజుల్లో అందజేస్తామన్న పెన్షన్ ఐదు సంవత్సరాలైనా అమలు కాలేదు. ఓటర్ల లిస్టు జాబితా ప్రకారం 57 సంవత్సరాలు నిండిన వారు అనధికార లెక్కల ప్రకారం పది నుంచి 12 వేల వరకు ఉంటారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తెలంగాణ ప్రభుత్వం గతరెండు సంవత్సరాల క్రితం 2000 మందికి, ఇటీవల కాలంలో రెండున్నర వేల మందికి అన్ని రకాల పెన్షన్లను కలిపి అందజేసింది. ఇందులో వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత, నేతకార్మికులు వీరితోపాటు సామాజిక పెన్షన్‌కు అర్హత కలిగిన వారు ఉన్నారు. డిసెంబర్ కంటే ముందు ఆసరా పెన్షన్ దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేయమన్నారు. ప్రస్తుతం నేరుగా ఎంపీడీవో కార్యాలయంకు అందజేయమంటున్నారు. ప్రస్తుతానికైతే 57 సంవత్సరాలు నిండిన పెన్షన్ అర్హత కలిగిన వారి పూర్తి జాబితా ప్రభుత్వం తీయగలిగితే తీయవచ్చు కానీ అట్టి ప్రయత్నం చేయడం లేదు. ఇప్పటివరకు 57 సంవత్సరాలువయస్సు నిండిన వారి దరఖాస్తులు వివిధ గ్రామాలవి 274 వరకు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వీరితోపాటు భర్త చనిపోయిన వితంతువుల సంఖ్య ఇందులో సమానంగా ఉంటుంది. గ్రామాల్లో కొన్నిచోట్ల భర్త చనిపోయి గత మూడు సంవత్సరాలు అయినను పెన్షన్ అందిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధ చూపి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్ వెంటనే అందజేయాలని ప్రజలు కోరుతున్నారు.

వి.అశోక్ కుమార్ : ఎంపీడీవో, పాలకుర్తి



రెండవసారి తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాల క్రితం 2500 మంది, ఇటీవల కాలంలో 2500 మందికి అన్ని రకాల పెన్షన్లు కలిపి ఇవ్వడం జరిగింది. ఆన్లైన్‌లో పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారి జాబితా పెండింగ్ లిస్టు మాదగ్గర లేదు. ఇటీవల మంజూరు చేసిన పెన్షన్లు కూడానేరుగా ఆన్లైన్లో ద్వారానే మంజూరు ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం పెన్షన్ కొరకు దరఖాస్తు పెట్టుకున్న వారి వివరాలు ఆన్లైన్లో చేయడానికి కూడా సైటు పనిచేయడం లేదు.

బక్క పుల్లయ్య : సర్పంచ్ తిరుమలగిరి



భర్త చనిపోయి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా వితంతు పెన్షన్ మంజూరు కావడం లేదు. వికలాంగులకు సంబంధించి సదరన్ క్యాంపు పేరుకే పెడుతున్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేయడానికి కొద్ది గంటలు మాత్రమే సమయం ఇస్తున్నారు. దీనివల్ల వికలాంగులకు పూర్తిగా న్యాయం జరగడం లేదు. ఇచ్చిన వికలాంగుల సర్టిఫికేట్‌కాల పరిమితి రెండు సంవత్సరాలు పెడుతున్నారు. మళ్లీ రెన్యూవల్ చేసుకుందామంటే అవకాశం దొరకకుండా ఇబ్బందులు పడుతున్నవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది.ఇప్పటికైనా సరి అయిన పర్సంటేజ్ వికలాంగత్వం ఉన్నవారికి పర్మినెంట్ సర్టిఫికెట్ ఇవ్వాలి. ప్రభుత్వ స్పందించి తగు చర్యలు తీసుకోవాలి.

రైతులు ఆందోళన చెందొద్దు : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-దేవరుప్పుల

అకాల వర్షాలు రైతులను ఆగం చేశాయని,అనేకమంది రైతులు పంటలు నష్టపోయారని, వారిని ఆదుకోవడానికే కేంద్రం కాదన్నా, వద్దన్నా, సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని, ఇప్పుడు ధాన్యం కూడా తడవడం రైతులకు అశనిపాతంగా మారిందని, అయితే, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని తడిసిన ధాన్యం రైతులకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు భరోసానిచ్చారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని మంత్రి మంగళవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లోతట్టు ప్రాంతంలో పెట్టడం పట్ల సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, వచ్చిన ధాన్యాన్ని వెంట వెంట కొనుగోలు చేసి, గోదాములకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, వైస్ఎంపీపీ కత్తుల విజయ్ కుమార్, సర్పంచ్ రెడ్డి రాజుల రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, నాయకులు వంగ అర్జున్, బస్వ వెంకన్న, పైండ్ల రవితదితరులు ఉన్నారు.



కొనుగోలు స్థలాన్ని మార్చాలి : కలెక్టర్

నవతెలంగాణ-లింగాలఘనపురం



నవాబుపేట ఐకెపి ధ్యానం కొనుగోలు కేంద్రాన్ని వేరే చోటు మార్చాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. మంగళవారం మండలంలోని నవాబుపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. కేంద్ర నిర్వాహకులను గని బ్యాగుల మిల్లర్ల నుండి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.వర్షానికి బురదమయంగా మారిందని ధాన్యం సేకరణ మరోచోటికి మార్చుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. వీరి వెంట అడిషనల్ కలెక్టర్ ప్రాఫుల్ దేశాయి పటేల్, డిఆర్‌డిఓ రామ్ రెడ్డి, ఈఇ ఓ.శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్యారాణి రైతులు తదితరులు ఉన్నారు.

వ్యక్తి అరెస్ట్ : ఎస్సై సతీష్

నవతెలంగాణ-తొర్రూరు



కోర్ట్ వాయిదాలకు హాజరు కానీ వ్యక్తికి నాన్ బెయిల్ బుల్ వారంట్ జారీ అయిన నేపథ్యంలో సదర్ వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై గుండ్రాతి సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తొర్రూర్‌కు చెందిన మహమ్మద్ గౌస్‌పాషాపై తొర్రురు పోలీస్ స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు జరిగిందన్నారు. కోర్ట్ వాయిదాలకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్న మహమ్మద్ గౌస్ పాషా పై తొర్రురు కోర్ట్ వారు నాన్ బెయిల్ బుల్ వారంట్ జారీచేయగా అతన్ని పట్టుకొని జైలుకి తరలించడం జరిగిందని ఎస్ఐ సతీష్ తెలిపారు. కోర్టు వాయిదాలుకి సక్రమంగా హాజరు కావాలని, లేని పక్షంలో కోర్ట్ నుండి వారంట్స్ జారీతో జైలుకి వెళ్లాల్సి వస్తుందని ఎస్సై సతీష్ తెలిపారు.

గ్రామపంచాయతీ నిర్మాణ పనులను పరిశీలించిన డీపీఓ

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టే గ్రామ పంచాయతీ భవన పనులను మంగళవారం జనగామ డిపిఓ రంగాచారి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సర్పంచ్, కార్యదర్శితో చర్చించడం జరిగింది. గ్రామపంచాయతీ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. అనంతరం డిపిఓ రంగాచారిని సర్పంచ్ మధుసూదన్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌లు శాలువాతో సన్మానించారు.

సంస్కృతి సారధుల నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజలను చైతన్య పరుస్తూ విధులను నిర్వర్తిస్తున్నటువంటి తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లాఅధ్యక్షుడుగా కొలిశెట్టి(కంబాలపల్లి) సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా బొడ్డుకుమార్ స్వామి,మెరుగు రవీందర్ గౌడ్, సట్ల అంజలి, ప్రధాన కార్యదర్శిగా బండ వెంకన్న, సహాయ కార్యదర్శులుగా గడ్డం రాజమౌళి, గౌరారపు యుగంధర్, పోతురాజు అశ్విని కోశాధికారి గా దేశెట్టి ప్రవీణ్ కుమార్, మహిళా ప్రతినిధులు చెడుపాక కవిత, వజ్జ రాజ్యలక్ష్మి, సింధుజ, గౌరవ అధ్యక్షులుగా కొమురు వెంకన్న, గౌరవ సలహాదారులుగా గిద్దె రాంనర్సయ్య, ఐలేష్ కుమార్, జిన్నా పండు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-ఆత్మకూర్

శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా వేద పండితులు ఆరుట్ల మాధవ మూర్తి పర్యవేక్షణలో పండితుల బృందం పంచామృతాలతో గోపాల స్వామి రుక్మిణి సత్యభామలకు వేదపండితులు వేదమంత్రోచరణలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి రాజు,తనుగుల సందీప్,పరికిరాల వాసు, వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, భాషాబోయిన సాగర్,వడ్డేపల్లి ప్రసాద్,అలువాల రవి,రేవూరి జైపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే బురదమయం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలో రోడ్డు నిర్మాణపనులు చేపట్టి సైడ్ కాలువలు మరిచిన అధికారులు వెంటనే గ్రామంలో సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలని గ్రామంలోని మహాత్మా గాంధీ కాలనీ 9వ వార్డు గ్రామ ప్రజలు రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. మహాత్మా గాంధీ కాలనీలో 20 ఏళ్ల క్రితం వేసిన రోడ్డుకు ఇప్పటివరకు సైడ్ కాలువలు తీయకుండా అధికారులు కాలయాపన చేస్తున్నార న్నారు. చినుకు పడితే రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయని, సైడ్ కాలువల నిర్మాణం లేకపోవడంతో వర్షానికి మురుగునీరు రోడ్లపైకి, ఇండ్లలోకి వచ్చి నడవడానికి, వాహనాలు వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నామని అన్నారు. రోడ్డుపై నిత్యం మురుగునీరు పారుతుండడంతో రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయి. సైడ్ కాలువ, నాణ్యమైన సిసి రోడ్డు నిర్మించాలని కోరారు.

పచ్చి రొట్ట ఎరువుల వినియోగంతో అధిక లాభాలు



నవతెలంగాణ-శాయంపేట

పచ్చి రొట్టె ఎరువులను వినియోగించడం వల్ల తక్కువ ఖర్చుతో భూమికి ఎక్కువ పోషకాలను అందించి, పంట దిగుబడి ఎక్కువగా సాధించి అధిక లాభాలు పొంద వచ్చని మారి స్వచ్ఛంద సంస్థ అసిస్టెంట్ మేనేజర్ షేక్ గౌస్ అన్నారు. మండలంలోని గంగిరేణిగూడెం గ్రామంలో మంగళవారం ప్రజ్వల్ సొసైటీ ఆధ్వర్యంలో నేలలో పోషక లోపాలు, పచ్చి రొట్టె ఎరువుల వినియోగంపై ఆయన రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తక్కువ ఖర్చుతో పచ్చి రొట్టె ఎరువుల పెంపకం చేపట్టుకొని, నెలలకు ఎక్కువ పోషకాలు అందించవచ్చని అన్నారు. జీలుగ, జనుము, పెసర, అలసందలు, బొబ్బర మొదలగు నవధాన్యాల ద్వారా భూమికి కావలసిన పోషకాలను ఎక్కువ మొత్తంలో అందించవచ్చని అన్నారు. పచ్చి రొట్టెలు తక్కువ సమయంలో ఎక్కువ ఉపయోగపడతాయని, వీటికి త్వరలో భూమిలో నశించిపోయే స్వభావం ఉంటుందన్నారు.

పచ్చి రొట్టె ఎరువులను లేత, పూత దశలో భూమిలో కలియ దున్నడం ద్వారా భూమి సారవంతం కావడంతో పాటు అధిక దిగుబడి ఉంటుందని, రసాయనక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకొని, నాణ్యమైన దిగుబడులను పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతు కష్ణమూర్తి, రైతులు సాంబయ్య, రాజయ్య, కుమార్, మారి సంస్థ కార్యకర్తలు హిమబిందు, కల్పన, భానుమతి,తిరుపతి,సునీల్, రవిచంద్ర, మనోహర్, ప్రశాంత్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచ కార్మికుల దినోత్సవం పురస్కరించుకొని గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు వెయ్యి రూపాయల వేతనం పెంచడానికి హర్షిస్తూ మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి చిత్రపటాలకు జీపి సిబ్బంది పాలాభిషేకం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాకే మల్టీపర్పస్ సిబ్బంది వేతనాలను సీఎం కేసీఆర్ పెంచాడని కొనియాడారు. సిబ్బంది వేతనాల పెంపు పై సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జీపి ఉద్యోగుల సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పెంబర్తి రాజు, మండల అధ్యక్షులు చిలువేరు మల్లేశం, ఉపాధ్యక్షులు అక్కినపల్లి యాకయ్య, బాసాని రమేష్, మోహన్, సాంబయ్య, సూర్యప్రకాష్, చిత్తం లక్ష్మి, పుష్ప, సరోజన, గీత పాల్గొన్నారు.

తేలు సారంగపాణికి సన్మానం



నవతెలంగాణ-కాజీపేట

కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అందించే శ్రమశక్తి అవార్డు 2023 హనుమకొండ జిల్లా నుండి కాజీపేటవాసి తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేలు సారంగపాణి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. సందర్భంగా శ్రీ స్వామి వివేకానంద గృహనిర్మాణ కార్మిక సంఘం కాజీపేట డివిజన్ కమిటీ అధ్వర్యంలో కాజీపేట విష్ణుపురి లేబర్ అడ్డలో టిబిఎస్‌ఆర్కేస్ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఇమ్మడి బాబు అధ్వర్యంలో సారంగపాణి ని పూలమాల శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కందుకూరి రాజయ్య, పాలడుగుల శివకుమార్, జేరిపోతుల దేవేందర్, నగర బోయిన సాయి, మార్బుల్ టైల్స్ అధ్యక్షులు రఫీ, పాష, అశోక్, గంజు సత్యం, ఎర్ర రాజు, అశోక్, కోడూరి లింగస్వామి, రాజారపు స్వామి, ఖరస్వామి, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి



నవతెలంగాణ-దుగ్గొండి

రెడ్డి కార్పొరేషన్ సాధన కొరకు త్వరలో హన్మకొండలో జరగబోయే రెడ్డి ఆత్మీయ సమ్మేళనానికి వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రెడ్డి జేఏసీ అధ్యక్షులు గోపి జయపాల్ రెడ్డి ఎలంమనిచ్చారు. గిర్నిబావిలో జరిగిన రెడ్డి సమావేశంలో జైపాల్ రెడ్డి మాట్లాడుతూ 2018 ఎన్నికల మేనిఫెస్టోలో టిఆర్ఎస్‌వాగ్దానం చేసిందని నేటికీ నాలుగున్నర సంవత్సరాలు దాటినప్పటికీ చట్టబద్ధతతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ఇవ్వకపోవడం వలన తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురతున్నారని అవేదన వ్యక్తం చేశారు. రెడ్డి కార్పొరేషన్ ద్వారా రెడ్డి యువతకు ఉపాధి దొరుకుతుందన్నారు. ఈ సమావేశంలో చల్ల నరసింహారెడ్డి, తోకల వీరారెడ్డి, ఆరె రవీందర్‌రెడ్డి, ఎడ్లసుదర్శన్ రెడ్డి,రత్నాకర్ రెడ్డి,చల్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహానికి చందన అలంకరణ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి ఆలయ ఆవరణలో గల ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వైద్యుల మధుసూదన్ రెడ్డి ఆంజనేయ స్వామికి చందన అలంకరణ చేశారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం హనుమాన్ దీక్షపరులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

ఖిలా వరంగల్ ఎక్సైజ్ స్టేషన్లో వాహనాల వేలం పాట

నవతెలంగాణ-వరంగల్

ఖిలా వరంగల్ ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలంపాట ఈనెల 3న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. వేలం పాట జరగనుందనీ, బజాజ్ పల్సర్,హీరో గ్లామర్, టీవీఎస్ ఎక్సెల్ 100 హెవీ డ్యూటీ, టీవీఎస్ ఎక్సెల్ 100 బీఎస్ ఐఐఐపై వాహనాలు వేలంపాట జరగనున్నవనీ, ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

ఉరి వేసుకొని యువతి మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉరి వేసుకొని యువతి మృతి చెందిన ఘటన జయగిరి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. అడ్మిన్ ఎస్సై దేశిని విజయకుమార్, బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం జయగిరి గ్రామానికి చెందిన యాటకాయల రాజాబాబుకు ముగ్గురుసంతానం. వీరిలో పెద్దకూతురు ప్రవలిక(18) హసన్ పర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకుంది. చదువు విషయంలో ప్రవలికకు తన చెల్లెలికి తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో మంగళవారం జరిగిన గొడవతో మనస్తాపంతో ప్రవాలిక ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందినది. మృతురాలి తండ్రి రాజాబాబు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్సై దేషిని విజయ్ కుమార్ తెలిపారు.

నేర రహిత సమాజం కోసం ప్రజలు సహకరించాలని

నవతెలంగాణ-హసన్ పర్తి

సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న నేరాలను అరికట్టి నేర రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజలు ఐకమత్యంతో సహకరించాలని హసన్ పర్తి అడ్మిన్ ఎస్సై దేశిని విజయ్ కుమార్ అన్నారు. వరంగల్ నగర పోలీసు కమీషనర్ ఏవి. రంగనాథ్ ఆదేశాలమేరకు హసనపర్తి పోలీసు స్టేషన్ పరిధి దేవన్నపేట గ్రామంలో హసనపర్తి పోలీస్ ఆధ్వర్యంలో పోలీస్ కళాజాత బందం వారిచే డయల్ 100, సైబర్ క్రైమ్స్, ఆన్లైన్ మోసాలు, 4జీ, గంజాయి, గుట్కా, గేమింగ్, గుడుంబా, రోడ్డు ప్రమాదాలు, భూకబ్జాలు, పోలీసుల ఇతర సేవల గురించి పాటలు, నాటికలు, మ్యాజిక్ ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జనార్ధన్, ఆత్మ జిల్లా డైరెక్టర్ పంజాల భూపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ చుంచు రవీందర్ తో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు పర్మినెంటే లక్ష్యం



నవతెలంగాణ-హన్మకొండ

మే డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు పెంచిన రూ.1000లు బిక్షం వద్దని, రూ.21 వేల కనీస వేతనం, పర్మనెంట్ చేయాలని, సిఐటియు-టీఎంఆర్‌పీఎస్ వరంగల్ హనుమకొండ మున్సిపల్ కార్పొరేషన్ కార్మిక యూనియన్స్ హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ, టీఎంఆర్‌పీఎస్ మున్సిపల్ యూనియన్‌నాయకులు టీ.ఉప్పలయ్య, బొట్ల బిక్షపతి, వేల్పుల ధర్మరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గం అంతా తమ కార్మిక దినోత్సవం ఒక పండుగలాగా జరుపుకుంటా ఉంటే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని 60000 మంది మున్సిపల్ కార్మికులను అవమానపరిచి, తెలంగాణ రాష్ట్ర పారిశుద్ధ్య కార్మికులను బిచ్చగాళ్ళుగా చేసి, వెయ్యి రూపాయలు మేడే కానుక అని తెలుగు గొప్పలు చెప్పుకొని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు మనశ్శాంతి లేకుండా చేశారు. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కార్మికులు, పారిశుద్ధ కార్మికుల పట్ల ఉన్న ప్రేమ అని కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. కరోనా కాలంలో సైతం పారిశుధ్య కార్మికులు ప్రాణాలు లెక్కచేయకుండా రాష్ట్ర ప్రజల ప్రాణాలు కాపాడి, తాము ఆరోగ్యానికి గురైన ఈ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను కాపాడిన మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు, కేవలం వెయ్యి రూపాయలు పెంచి, చేతులు దులుపుకుందని, మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు కావలసింది,సఫాయన్నా సలాం అన్నా అనే, మోసం మాటలు కాదని కడుపులు నింపే 21000 కనీస వేతనం కావాలని, పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేయాలని, లేనట్లయితేరాబోయే ఎన్నికల్లో 70 వేల మంది మున్సిపల్ కార్మికులు, వారి కుటుంబాలు మీకు వ్యతిరేకంగా ఓటు వేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి కనీసం పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్లో ఇచ్చినట్టు 21000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి అన్ని కార్మిక సంఘాలు శ్రీకారం చుడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, టిఎంఆర్పిఎస్ మున్సిపల్ యూనియన్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బరుపట్ల మహేష్, మున్నంగి రఘు అధ్యక్షత వహించగా, జవాన్లు మూర్తి రాజు, వెంకటస్వామి, యాస బాబు, డెంగ్యూ దామోదర్, సుఖ్ దేవ్,కోటి,కుమార్,దేవమ్మ పాల్గొన్నారు.

టీఆర్‌వీకేఎస్ అధ్యక్షుడు కేవీ.జాన్సన్‌కు శ్రమశక్తి అవార్డు



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు అందుకున్న రాష్ట్ర అధ్యక్షుడు టి ఆర్ వి కే ఎస్ జాన్సన్‌ను మంగళవారం హనుమకొండలోని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యనిర్వక అధ్య క్షులు, ట్రాన్స్కో అధ్యక్షులు మాడ దేవేందర్ రెడ్డి, కె.వి జాన్సన్‌ను కలిసి బొకేశాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాడ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈరోజు మారాష్ట్ర అధ్యక్షుడు కేవీ జా న్సన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే శ్రమశక్తి అవార్డు అందుకున్నందుకు మేము ఎంతో ఆనందం వక్తం చేస్తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వి ద్యుత్ కార్మికలకు న్యాయం చేస్తారని రాష్ట్ర ప్రభు త్వం పై కేసీఆర్‌పై మాకు ఎంతో నమ్మకం ఉంది. ఎం దుకంటే తెలంగాణ ఉద్యమంలో ముందు నడిపిం చింది విద్యుత్ కార్మికలు అన్నారు. టిఆర్‌వికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె.వి జా న్సన్ మాట్లాడుతూ మం గళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే శ్రమశక్తి అవార్డు నాకు ఎంతో గౌరవంగాఉంది. ముందుగా రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ కి, ఐటీ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి, మా యూనియన్ గౌరవాధ్యక్షులు కల్వకుంట్ల కవిత కతజ్ఞతలు తెలియజేస్తున్నాం. విద్యుత్ కార్మికులను వారి కష్టసుఖాలు తెలుసు తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మికులను కడుపులో పెట్టుకొని కాపాడుకునే మహోన్నతమైన వ్యక్తి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మికులం అందరం కూడా మన యూనియన్ కోసం కష్ట పడి పని చేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ట్రాన్స్కో కందికొండ వెంకటేష్, డీ. జయశంకర్, కేసం జీవ్, బందు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భద్రకాళి కళ్యాణోత్సవాలు

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు పదకొండవ రోజుకు చేయరుకున్నాయి . అమ్మవారికి ఉదయం గం 4 లకు నిత్యాహ్నికం పూర్తిచేసి చతుస్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి ఉదయం శరభవాహన సేవ సాయంకాలం పుష్పరథ సేవపై అమ్మవారిని ఊరేగించారు . బ్రహ్మోత్సవాలలో మంగళవారం నాటి కార్యక్రమానికి ఉభయదాతలుగా వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుండా ప్రకాశరావు నేతత్వం వహించారు . ఈ సందర్భంగా గుండా ప్రకాశరావు దంపతులు అమ్మవారికి పట్టుబట్టలు, పూలు, పండ్లు , పూజాద్రవ్యాలు శిరస్సు మీద ధరించి మేళతాలాలతో వేద స్వస్తితో గుడిలోనికి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు . అమ్మవారికి షోడశోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నపనమండపంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.దాదాపు 3000 మంది భక్తులకు వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్ర మములో వరంగల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు కన్వీనర్ తానుపునూరి వీరన్న , మల్లల వీరమల్లయ్య , అల్లాడి వీరభద్రయ్య , పోకల చందర్ , కోడూరు శివప్రసాద్, అయితా గోపీనాథ్, రాజేశ్వరరావు ఎల్లంకి రవీందర్ , రవ్వ గీత , లావణ , శ్రీలత , రమాదేవి, ప్రావీణ , అన్నపూర్ణ , శైలజ తదితరులతోపాటు ఆర్యవైశ్య సంఘలవారు సుమారు 500 మంది పాల్గొన్నారు.

భరోసా ఇవ్వలేని ప్రభుత్వం ఉండేందుకు ..?



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రంలో పల్లెల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ పనులు చేయాలని సర్పంచులను ఆదేశిస్తే సర్పంచులు ప్రభుత్వ నిధులు రాక అప్పులు తెచ్చి గ్రామాల్లో అభివద్ధి పనులు చేస్తే వారికి భరోసా ఇవ్వకపోవడం చేసిన అప్పులు చెల్లించలేక కుటుంబాల్లో గొడవలు మొదలై భార్య,భార్యలు పుట్టింటికి వెళ్లిపోవడంతో తీసుకురాలేక చేసిన అప్పులు చెల్లించలేక మానసిక వేదకు లోనై గడ్డి మందు త్రాగి పరకాల మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు , హైబత్ పల్లి గ్రామ సర్పంచ్ కంచ కుమారస్వామి మంగళవారం మతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు మొలుగూరి బిక్షపతి హైబత్ పల్లి గ్రామానికి చేరుకొని మతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు .అనంతరం కుటుంబ సభ్యులను ఓదా ర్చి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివద్ధి నిధుల కటకటలతో సర్పంచులు చేసిన అప్పులు తీర్చలేక అభివద్ధి కొరకు పెట్టిన పెట్టుబడి సకాలంలో అందక వారికున్న ఆస్తిపాస్తులను అమ్మి , అప్పులు చెల్లించలేక ఇబ్బంది పడటంతో కుటుంబాల్లో గొడవలు మొదలై ప్రాణాలు పోగొట్టుకునే పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం,టిఆర్ఎస్ పాలనలో దాపరించిందని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పార్టీ జయంతి లాల్ ,మార్త బిక్షపతి ,రవీందర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవం శ్రీ మత్స్యగిరి స్వామి

నేటి నుండి స్వామివారి బ్రహ్మోత్సవాలు ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి





నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలో కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీ మత్స్యగిరి స్వామి కోరిన కోర్కెలు తీర్చే కలియుగ దైవంగా విరాసిల్లుతున్నాడు. ఈ ఆలయం తెలంగాణ రాష్ట్రంలోనే రెండో పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. కాకతీయ రాజుల కళా వైభవానికి ప్రతీకగా నిలిచిన మత్స్యగిరి స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం వైశాఖ శుద్ధ పౌర్ణమి పంచమి రాత్రి ఆగమ శాస్త్రం ప్రకారం శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా జరుగుతుంది. శాయంపేట గ్రామ పొలిమేరలోని మచ్చర్లయ్య గుట్టపై శ్రీ మత్స్యగిరి స్వామి ఆరు శతాబ్దాల క్రితం, 567 సంవత్సరాల క్రితం కొలువు దీరినట్లు పూర్వీకులు పేర్కొంటున్నారు. మహావిష్ణువు దుష్టశిక్షణకై దశావతారాలలో భాగంగా మొదటగా మత్స్యవతారంలో వెలసినట్లు చెబుతున్నారు. మచ్చర్లయ్య గుట్ట వద్ద గ్రామ్య భాషలో శాలివాహనశకంలో వేయించిన శిలాశాసనం ద్వారా ఆనాటి దేవాలయ చరిత్ర తెలియజేస్తుంది. గుట్ట లోపల బండరాయిపై సహజ సిద్ధంగా మత్స్య అవతారంలో స్వామివారు దర్శనమిస్తారు.

ఈ గుట్ట లోపలికి వెళ్లేందుకు ఒకే ఒక చిన్న మార్గం ఉంటుంది. ఇక్కడ 14 దేవాలయాలు, 24 మంది అర్చకులు ఉండేవారని ఈ శిలా శాసనం ద్వారా తెలుస్తుంది. అప్పుడు నిర్మించిన దేవుని చెరువు నేటికీ అదే పేరుతో పిలువబడుతున్నది. కాకతీయ సామంతరాజు కొత్తగట్టు సీమ పాలకుడు రేచర్ల దర్శనాయుడు తన తల్లిదండ్రులు సింగమాంబ, సింగమ నాయుడు దేవాలయం నిర్మించినట్లు తెలుస్తుంది. కాలక్రమంలో మచ్చర్లయ్య గుట్ట వద్ద నుంచి గ్రామం దూరంగా వెళ్లిపోయింది. గ్రామం మధ్యలో రాతితో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయాన్ని నిర్మించారు. దేవాలయ గోపురం పైన మహావిష్ణువు దశావతారాలు భక్తులకు దర్శనమి ఎస్తాయి.

నేటి నుండి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలు

మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలను ఈ నెల 3 నుండి 7 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు. 3 న అధ్యాయనోత్సవం, తొలక్కం ప్రారంభం, పుట్ట బంగారు సేవ, ధ్వజారోహణం, గరుడ ముద్దా, ఎదురుకోళ్ళు, 4న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మత్స్యగిరిస్వామి కళ్యాణ మహోత్సవం, మహా అన్నదాన కార్యక్రమం, 5న పూర్ణాహుతి, గజవాహనసేవ, గుట్టమీదికి పోవడం తేదీ 6 న రథోత్సవం, అలుకతీరుట, 7 న చక్రవర్తి, నాకబలి, నాగవల్లి, పండిత సన్మాన కార్యక్రమాలతో ఉత్సవాలు ముగిస్తాయని దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి తెలిపారు.

ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

శ్రీ మత్స్యగిరి స్వామి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ కమిటీ చైర్మన్ బిక్షపతి తెలిపారు. ఆలయం చుట్టూ చలవ పందిల్లు, విద్యుత్ దీపాలు, భక్తులకు త్రాగునీటి వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని చైర్మన్ కోరారు.

సిటీజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేయండి : కమిషనర్



నవతెలంగాణ-వరంగల్

సిటీజన్ చార్టర్‌ను పటిష్టంగా అమలు చేయాలని ఇంచార్జీ అదనపు కమిషనర్‌అనిస్ ఉర్‌రషీద్ ఆదేశించారు. మంగళవారం కాజీపేట సర్కిల్ కార్యాలయంలో ఆయన ఉపకమిషనర్ జోనాతో కలసి రెవెన్యూ అధికారులు, ఇన్సెక్టర్ లతో జరిగిన సమావేశంలో కాజీపేట సర్కిల్ లో పన్నుల వసూలు, దస్త్రాల పరిష్కార పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కాజీపేట సర్కిల్ కార్యాలయంలో సిటీజన్ చార్టర్ ను పటిష్టంగా అమలు చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు కేటాయింపు, ఆస్తి పేరు మార్పిడి, ట్రైఫర్కేషన్, కొత్త ఆసెస్మెంట్ తదితర విజ్ఞాపనలు వినతులు, సమస్యలను గడువులోగా పరిష్కరించేలా రెవిన్యూ ఆఫీసర్లు, ఉప కమిషనర్ లు పర్యవేక్షించాలని అన్నారు.

ఇంకను పెండింగ్‌ఉన్నఫైల్‌లను శనివారం లోగా పరిష్కరించాలని సూచించారు. నిబంధనల మేరకు ఫైళ్ల పరిష్కారం పారదర్శకంగా జరగాలని చెప్పారు. ఈ సమీక్షలో ఉప కమిషనర్ జోనా, ఆర్ఓలు యూసుఫొద్దీన్, శ్రీనివాస్, సూపరింటెండెంట్అనిల్, రెవిన్యూ ఇన్సెక్టర్ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

21న వోపా సమావేశాన్ని జయప్రదం చేయండి

రాష్ట్ర వోపా కన్వీనర్ ద్రోణాచారి

నవతెలంగాణ-హన్మకొండ

ఈ నెల 21న జరిగే విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(వోపా) ఉమ్మడి వరంగల్ జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ వోపా కన్వీనర్,వ్యవస్థాపకులు వేములవాడ ద్రోణాచారి పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండలోని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాత సంఘం కార్యాలయంలో వోపా సన్నాహక సమావేశం జరిగింది.ముందుగా వోపా ఆధ్వర్యంలో రూపొందించిన కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ద్రోణాచారి మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని విశ్వ బ్రాహ్మణ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడం కోసం సంఘం అనేది అవసరమని భావించి జాతీయుల సంక్షేమం,అభ్యుదయం కోసం జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారితో పాటు విద్యార్థి,యువజన, మహిళల అభ్యున్నతికిగాను వోపా ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.

వరంగల్ వోపా జిల్లా కమిటీ...

వరంగల్ అధ్యక్షులుగా శ్రీరామోజు నాగారాజాచారి,ప్రధాన కార్యదర్శిగస మహేశ్వరం బిక్షపతి,అసోసియేట్ అధ్యక్షులుగా డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, కోశాధికారిగా రామోజు వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శిగా గట్టెపెళ్ళి అనూప్ రాజ్ లతో పాటు జాతి పట్ల నిరంతర అభిమానం,సేవాభావం కలిగిన నాయకులను ఎన్నుకున్నట్లు తెలిపారు.సమావేశం హనుమకొండలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, ముందుగా ఎన్నుకున్న కమిటీచే పదవీ ప్రమాణ స్వీకారం చేయుస్తామన్నారు. సమావేశానికి ముఖ్య అతిథిలుగా తెలంగాణ తొలి శాసన సభాపతి,ఎంఎల్సీ సిరికొండ మధుసూదనాచారి, ప్రభుత్వ చీఫ్ విప్,వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ దాస్యం వినయ భాస్కర్, వరంగల్ తూర్పు ఎంఎల్ఏ నన్నపునేని నరేందర్,వోపా రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీరామోజు నాగారాజాచారి,అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ప్రధాన కార్యదర్శి మహేశ్వరం బిక్షపతి,కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు,రాష్ట్ర నాయకులు కట్టా విష్ణువర్ధన్,గద్దె సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-ఖానాపురం

మండల పరిధిలోని అయోధ్య నగర్ గ్రామపంచాయతీలో కారోబార్ గా గతంలో పనిచేసిన ఈశ్వర్ తండ్రి చెలవోజు నారాయణ గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించినారు. విషయం తెలుసుకున్న మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది మతుని కుటుంబానికి అండగా నిలిచి అధ్యక్షుడు కాసు యాకయ్య ఆధ్వర్యంలో ఈశ్వర్ కి 4200 ఆర్థిక సహాయంగా అందించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కారో బార్లు వెంకటాచారి, కత్తి కుమారస్వామి, సురేష్, రాములు, రమేష్, పంచాయతీ సిబ్బంది పాపయ్య అనిల్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో పారిశుధ్యం పనులు మరియు పల్లె ప్రగతిలో చేసిన పనులు, చేయాల్సిన అభివద్ధి పనులను స్థానిక సర్పంచ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు అమడగాని రాజు యాదవ్ తో కలిసి పరిశీలించిన డీఎల్ పిఓ ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా డి ఎల్ పి ఓ ప్రభాకర్ సంతప్తిని వ్యక్తం చేశారు.అనంతరం మాట్లాడారు.ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా పలు అభివద్ధి కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పలయ్య, పంచాయతీ కార్యదర్శి సునీల్, మరియు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేఎంసీ ఎక్సలెన్స్ సర్టిఫికెట్ పంపిణీ

నవతెలంగాణ-మట్టెవాడ

కాకతీయ మెడికల్ కళాశాలలోని ఎస్ ఆర్ ఎల్ కె అనుబంధంగా ఉన్న ఐదు ఐ సి టి సి సెంటర్లకు ఐదు నక్షత్రాల రేటింగ్‌తో ఎక్సెన్సీ సర్టిఫికెట్ రావడం ఆనందంగా ఉన్నదని కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్దాస్ తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. కాకతీయ మెడికల్ కాలేజీ, జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాలలో క్వాలిటీ మేనేజ్మెంట్ సిస్టం లో మీద సర్టిఫికెట్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ దివ్వెల మోహన్ దాస్ విచ్చేసి మాట్లాడుతూ మన కే ఎం సి లో ఉన్నటువంటి ఎస్ ఆర్ ఎల్ కి అనుబంధంగా ఉన్న 55 ఐసీటిసి సెంటర్ లలో కరీంనగర్, ఖమ్మం జిల్లాలకు, వరంగల్ నుండి 5 సెంటర్స్ కి సర్టిఫికెట్స్ ఆఫ్ ఎక్సెన్స్ అవార్డు ఫైవ్ స్టార్ రేటింగ్ తో రావడం గొప్ప విషయమని అన్నారు. లేబరటరీలు అన్ని చక్కగా నియమంగా పని చేయడం ద్వారానే సరియైన సేవలు రోగులకు అందిచడం జరుగుతుందని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ వి చంద్రశేఖర్ తన అభిప్రాయాన్ని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రము కేంద్ర స్థాయిలో రెండవ స్థానం లో నిలవడానికి దోహదం చేసిన ఎడిఎంహెచ్వో డాక్టర్ మోహన్ రావు కె ఎమ్ సి ప్రిన్సిపల్, మైక్రో బయాలజీ విభాగ అధిపతి లకు టి ఎస్ ఏ సి ఎస్ ఏ డి నవీన్ కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా సూపరింటెంట్ సుగుణాకర్ రాజు, నర్సంపేట ఆర్ఎంఓ బాజన్ లాల్, డి పి ఎం స్వప్న మాధురి, సూపర్వైజర్ రామకష్ణ, స్టాటిస్టికల్ ఆఫీసర్ రమేష్, కమలాకర్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల హెచ్ఐవి ల్యాబ్ టెక్నీషియన్, ఎన్జీవోస్ లు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-హసన్‌పర్తి

నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని రైతు బందు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని మడిపల్లి గ్రామానికిచెందిన రైతు కాందారి రాజయ్య ప్రమాదావశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ.5 లక్షల విలువైన రైతుభీమా చెక్కును సర్పంచ్ చిర్రసుమలత, రైతు బందు సమితి మండల కోఆర్డినేటర్ అంచూరి విజయ్‌కుమార్, ఏఈఓ క్రాంతికుమార్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఆకుల ఇంద్రయ్య, ఉపసర్పంచ్ బుర్ర రంజిత్‌కుమార్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర రాజు, కంకటి ఎల్లన్న, గడ్డం కిషన్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు తుమ్మల రాజు, వార్డు మెంబర్ కాందారి రమేష్, చిట్యాల చందర్, రాంరాజ్, కుమార్, భరత్ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

మారుతున్న కాలానికనుగుణంగా యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు దూసుకెళ్లాలని సర్పంచ్ జనగాం శరత్‌కుమార్ అన్నారు. మండలంలోని సీతంపేటలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పే పాల్ ప్రాజెక్ట్ కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పే పాల్ ప్రాజెక్టులో బాగంగా మన గ్రామం డిజిటల్ విలేజ్‌లో సెలెక్ట్ కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గ్రామంలోని యువతకి, పెద్దలకు కంప్యూటర్ నేర్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామంలో నూతనంగా ప్రారంభించిన మిని కంప్యూటర్ ల్యాబ్‌ని సద్వినియోగం చేసుకొని కంప్యూటర్ పరిజ్ఞానంపై శిక్షణ పొంది ఉపాధి అవకాశాలను పొందాలని యువతను కోరారు. త్వరలోనే ప్రాజెక్ట్‌కు సంబంధించిన డిజిటల్ విలేజ్ ప్రొడక్ట్ క్యాలెండర్‌ని ప్రభుత్వం అనుమతితోవిడుదల చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీసీఎస్ సెంటర్ వీఎల్ఈ బండారి అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులు ప్రారంభించనున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆత్మకూర్

నేడు (బుధవారం) ఆత్మకూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించి గ్రామంలో నూతనంగా 3కోట్ల 50 లక్షలతో వేసిన సిసి రోడ్లు,కాలువ పనులను ప్రారంభిస్తారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే 20 లక్షలతో ప్రాథమిక ఉపకేంద్ర భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

గొర్రెల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలి : పశు వైద్యాధికారి రాజశేఖర్

నవతెలంగాణ-పెద్దవంగర




గొర్రెల పంపిణీని గొల్ల, కురుమలు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి రాజశేఖర్ అన్నారు. మండలంలోని చిట్యాల గ్రామంలో గొల్ల, కురుమలకు ప్రభుత్వం నుంచి పంపిణీ చేస్తున్న రెండవ విడత గొర్రెల పంపిణీ విధి విధానాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడత గొర్రెల పంపిణీకి అర్హులైన లబ్ధిదారులు డీడీలు చెల్లించాలని తెలిపారు. ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రాంతాలలో గొర్రెల పంపిణీ ఉంటుందని,లబ్ధిదారులు సన్నద్ధం కావాలని తెలిపారు. అనంతరం లబ్ధిదారుల సందేహాలకు సమాధానం ఇచ్చారు. కార్యక్రమంలో వీఏఎస్ ప్రభాకర్, వీఎల్ఓ ఆవుల బాలయ్య, మహేష్, సత్యనారాయణ, ఐలయ్య, వీరన్న, రమేష్, రాములు పాల్గొన్నారు.




అనుదినం జనపక్షం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





శివాలయం మరమ్మత్తుకు విరాళం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో శివాలయం మరమత్తు కోసం 75 వేల రూపాయలను కే.శే.రావుల ప్రేమదేవరెడ్డి చిన్న కుమారుడు రావుల విజయపాల్ రెడ్డి కాట్రపల్లి గ్రామంలోని శివాలయం అభివృద్ధి కొరకు తన వంతుగా ఇవ్వడం జరిగింది. గ్రామం తరుపున ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. వారికీ వారి కుటుంబ సభ్యులకు ఆ పరమ శివుడి కృపా కటాక్షాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పుల్లా శ్రీనివాస్, గుడ్ల శ్రీనివాస్, విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదివేల పరిహారం అనుమానమే..?

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు సీఎం ప్రకటన - నిధులు విడుదల చేయని ప్రభుత్వం

నవతెలంగాణ-బచ్చన్నపేట

గత వారం పది రోజులుగా బచ్చన్నపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధి గ్రామాలలోని అకాల వడగళ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు 10 వేలు పరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆగమేఘాల మీద అధికారులను సైతం పరుగులు పెట్టిస్తున్నారు.అయితే ప్రభుత్వం నుండి పరిహారం అందే విషయంలో రైతులకు అపోహాలు నివురమంటున్నాయి. గతంలో కూడా ముఖ్యమంత్రి హామీ ఇచ్చి పరిహారం అందించడంలో అవకతవకలు జరిగాయని అసలు నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మా మండలంలో కూడా...

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు10 వేల రూపాయలు ఇస్తామని సీఎం ప్రకటించడం ఇలా ఎన్నో దఫాలుగా చోటుచేసుకుందని గతంలో కూడా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కురిసిన వర్షాలకు ముఖ్యమంత్రి స్వయంగా ముంపు ప్రాంతాలను హెలికాప్టర్ ద్వారా వీక్షించినప్పటికీ నష్టపోయిన రైతులను గుర్తించడంలో ప్రభుత్వం విఫలమైందనే చెప్పవచ్చు.

నిధులు ఎక్కడి నుండి...?

అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలతో రైతులు అధికంగా నష్టపోయారని భావిస్తున్న ప్రభుత్వం 10 వేల రూపాయలు ప్రకటించడం హర్షినీయం అయిన ప్పటికీ ప్రభుత్వం ఈ నిధులను ఎక్కడి నుండి సమకూర్చి రైతులకు అందిస్తుందోనని అనుమానం. గతంలో సీఎం ఎన్డీఆర్ఫ్ నిధులనుండి అందిస్తామన్నారు.


ఎన్డీఆర్ఎఫ్ నిధులు అంటే...

అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతో రైతులు తీవ్ర నష్టపోతారని ఎన్డిఆర్ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్) నుంచి ఎకరానికి 10,000 అందిస్తామనిపేర్కొన్నారు. సహాపునరావాస కమిషనర్ రాహుల్ బొజ్జ ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు కూడా జారీ చేసిన సందర్భం ఉంది. ఎన్డీఆర్ఎఫ్ నిధులకు తన సొంతడబ్బులుగా చెప్పుకుంటున్న సీఎం ఆ నిధులకు 75శాతం కేంద్రం 25 శాతం రాష్ట్రం అందిస్తున్న సంగతి గుర్తించాల్సిన అవసరం ఉందని బిజెపి ఆరోపణ వ్యక్తం చేస్తుంది. కేంద్ర విపత్తు నిర్వహణ చట్టం (2005)లోని సెక్షన్ 48(1) ప్రకారం ప్రతి రాష్ట్రం దగ్గర ఎన్డిఆర్ ఎఫ్ ఉంటాయని ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు రైతును నష్టపోకుండా ఉండడానికి కేంద్రం 75శాతం రాష్ట్రం 25 శాతంలుగా ఈ నిధులను ఉంచుతుంది. ఈశాన్య రాష్ట్రాల్లోనైతే కేంద్రమే 90 శాతం సమకూరుస్తుంది.

డాటా తయారు చేయడానికి పది రోజుల సమయం : ఏవో విద్యాకర్ రెడ్డి

మండల పరిధిలో నష్టపోయిన రైతుల వివరాలను డాటా రూపంలో తయారు చేయడానికి సుమారుగా 10 రోజుల టైం పడుతుందని అగ్రికల్చర్ ఆఫీసర్ విద్యాకర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక రైతు నష్టపోయాడని ప్రభుత్వానికి తెలియజేయడానికి ఆ రైతుకు ఉన్న భూమి ఎన్ని సర్వే నంబర్లలో ఉన్నదో ఆ సర్వే నెంబర్ల ప్రకారం ఆ రైతు వేసిన పంటను పరిగణలోకి తీసుకొని అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపోయినప్పుడే ఆ రైతుకు నష్టపరిహారం అందుతుందని అన్నారు.

పరిహారం అందించే విధంగా చూడాలి: సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బాపురెడ్డి



మండలంలో నష్టపోయిన రైతులను వెంటనే నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ఇప్పుడు అందిస్తాం అప్పుడు అందిస్తాం అని చెప్పి తప్పించుకోకూడదని వెంటనే రైతులకు మేలు జరిగేలా ముఖ్యమంత్రి చర్య తీసుకోవాలన్నారు.

బీజేపీ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

సామాజిక మాధ్యమాలు వేదికగా బీజేపీ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ కల్లబొల్లి కబుర్లకు చెక్ పెట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మరింత యాక్టివ్‌గా పని చేయాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపు నిచ్చారు. మంగళవారం బిఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో 750 మంది సోషల్ మీడియా వారియర్స్ ఉన్నారన్నారు. అందులో కొందరు యాక్టివ్‌గా లేరని, వారు కూడా సమర్ధంగా పని చేయాలని సూచించారు. నియోజకవర్గంలో పార్టీ పటిష్టంగా ఉందని, ఎదురేలేదని, రాబోయే ఎన్నికలలో గెలిచేది తానేనని స్పష్టం చేశారు. గెలవలేని ప్రతిపక్షాలు బిఆర్ఎస్ పార్టీ మీద, ప్రభుత్వం మీద, సిఎం కెసిఆర్ మీద, తన మీద బురద చల్లి పబ్బం గడుపుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని, ప్రజలను గందరగోళ పెట్టి, అయోమయానికి గురి చేస్తున్నాయని ఆరోపించారు. తెలంగాణలో కురుస్తున్న అకాల వర్షాలకు దాన్యం నష్టపోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రభుత్వాన్ని బద్‌నాం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. రైతులను



అక్కున చేర్చుకొని ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. అంతకుముందు మండలంలోని మంచుప్లలో జరిగిన దుర్గామాత ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర ఇన్చార్జి వై.సతీష్‌రెడ్డి, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మంచుప్ల గ్రామ సర్పంచ్ బొమ్మగాని కొమురయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రతీ కార్మికుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో కర్ణ కంటి నాగన్న అధ్యక్షతన భావన నిర్మాణ కార్మిక సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను అనుసరించి మహబూబాబాద్ జిల్లాలోని కార్మిక శాఖ నుండి లేబర్ కార్డు పొందిన ప్రతివారు జిల్లా కార్మికశాఖ, కామన్ సర్వీస్ సెంటర్ (సీఎస్‌సీ)హెల్త్ కేర్ ఆధ్వర్యంలో మెగాహెల్త్ క్యాంపు, కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపెల్లి రోడ్డులో ఉన్న మండలప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు దాదాపు 50కి పైగా ఆరోగ్య పరీక్షలు చేయుచున్నారని, లేబర్ కార్డు కలిగిన వారు ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు టూవీలర్ బైకులు ఇస్తానని నేటికీ అమలు చేయలేదని, వీటి సాధన కొరకు 5వ తేదీన తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో ఎంసీపీఐయూ మండల కార్యదర్శి సలీమ్. భవన నిర్మాణా కార్మిక సమాఖ్య మండల కార్యదర్శి కత్తులు శ్రీనివాస్, సందిరి రంజిత్, రియాజ్ రషీద, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో సర్కారు నిర్లక్ష్యం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ధాన్యం కొనుగోలు విషయంలో సర్కారు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు మంగళవారం అమ్మపురం గ్రామంలో ఐకెపి సెంటర్ సందర్శించి మాట్లాడారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు విషయంలో కేసిఆర్ సర్కారు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. మొక్కుబడిగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు చేయకుండా ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తూ రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న 2060 మద్దతు ధర అందకుండా ప్రభుత్వం, ఎమ్మెల్యేలు, మంత్రులు,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు కుట్రలకు పాల్పడుతున్నారన్నారు. రైతులను మిల్లర్లు దోచుకుంటుంటే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చోద్యం చూస్తూ ఉండడం సిగ్గుచేటని, తక్షణమే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు స్పందించి రైతులను దోచుకున్న మిల్లర్లపై చర్యలు తీసుకొని వాటిని సీజ్ చేసి రైతులకు తిరిగి వాటిని ఇప్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకం ప్రవేశ పెడితే కేసీఆర్ సర్కారు అమలు చేయడం లేదని ఎద్దేవాచేశారు. కొనుగోలు కేంద్రాల్లో వర్షాల వల్ల ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచాలని, గన్నీ సంచులు రైతులకు అందించాలని, రైతులకు ఓఆర్ఎస్‌ప్యాకెట్లు,మంచినీరు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఉద్దేశ పూర్వకంగా జాప్యం చేస్తూ రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, అధికారులు, ప్రజాప్రతినిధులు సైంధవ పాత్ర పోషిస్తున్నారని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసి పోయి మొలకెత్తి పోతోందని, ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి మొత్తం ధాన్యాన్ని ఎలాంటి కొర్రీలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జి పెదగాని సోమయ్య, కిసాన్ మోర్చ ఉపాధ్యక్షుడు మల్లాడి తిరుపతి రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు అర్బన్, రూరల్ మండలం అధ్యక్షుడు పల్లె కుమార్, బొచ్చు సురేష్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్ రెడ్డి, నాయకులు పైండ్ల రాజేష్,గంధం రాజు, నూకల నవీన్, సంతోష్, శ్రీరాములు, యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్‌ల సమ్మెకు ఈజీఎస్ సిబ్బంది సంఘీభావం

నవతెలంగాణ-పాలకుర్తి

జేపీఎస్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేస్తున్న సమ్మె మంగళవారం నాటికి ఐదవ రోజుకు చేరింది. జేపీఎస్‌ల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ ఈజీఎస్ ఏపీవో అంబాల మంజుల ఆధ్వర్యంలో ఈజీఎస్ సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీఏలు కుమార్, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్, సిఓ రమేష్, ఓఎస్ సుజాత, పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు యుగేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు రమ్య, విద్యాసాగర్, వెంకటేష్,శిరీష, శ్రీకాంత్, మహేందర్, సంతోష్, సతీష్, కిషోర్, మోహన్, సారయ్య రాజు, ప్రియాంక, అనూష, పరశురాములు, గణేష్, సాంబరాజు, లింగయ్య, కవిత, సంగీత,రమేష్, యూసఫ్ పాషా, విజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన బీరెల్లి అనూష ఇటీవలే మృతి చెందడంతో మంగళవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయాన్ని అందించామని ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్ తెలిపారు. పాలకుర్తి గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యురాలు సలేంద్ర రమ సోమన్న దంపతుల వివాహ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులు బీరెల్లి నరసయ్య, బీరెల్లి ముత్తయ్యలకు బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశా మని తెలిపారు. కార్యక్రమంలో జీడి హరీష్, అబ్బోజు యాక స్వామి, రవి వర్మ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి : సర్పంచ్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వై.సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పాలకుర్తి భాషరత్ గార్డెన్లో నిర్వహిస్తున్న పాలకుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా, యూత్ నాయకుల విస్తృత సమావేశానికి మండలంలోని అమ్మాపురం బీఆర్ఎస్ సోషల్ మీడియా, యూత్ నాయకులు తరలివెళ్లారు.ఈ సందర్భంగా సర్పంచ్ కడెం యాకయ్య మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలని, పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు గుంటుక వెంకటేష్, యాసారపు వెంకటేశ్వర్లు, దోనుక యాకసోములు, సైదులు, కోమురయ్య రాంబాబు, పబ్బోజు ప్రవీణ్, రాగి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే హరిప్రియ పరామర్శ

నవతెలంగాణ-గార్ల

ఇటివల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే హరిప్రియ అంగరక్షకుడు మూడ్ సీతారాములును ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా మంగళవారంలో మండల కేంద్రంలోని ఆయన ఇంటి వద్ద పరామర్శించారు. కొన్ని రోజులుగా ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మందులు వాడుకుంటూ విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపీపీ మూడ్ శివాజీ చౌహన్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య మోతిలాల్, గణేష్, రావూజీ, మురళి,ఉమేష్, భూక్యహరిలాల్, కొండలరావు,మీగడ శ్రీను, మహేందర్ జైన్, బిలక్షారెడ్డి, సునావత్ నరసింహ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి బోధన తరగతులు

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని తాళ్లపాటి తండా పాఠశాల విద్యార్థులకు కడియం ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి సెలవులలో బోధన తరగతులు (ట్యూషన్) గ్రామపంచాయతీ ఆవరణంలో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కడియం ఫౌండేషన్ చైర్ పర్సన్ కడియం కావ్య మాట్లాడుతూ వేసవికాలంలో విద్యార్థులు సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంటూ పుస్తకాలతో పఠనం చేయడం కోసం ప్లేవేపద్ధతిలో (ట్యూషన్)సాయంత్రం నిర్వహించడం జరుగుతుందని,ఈఅవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాఠశాల చైర్‌పర్సన్ బాదావత్ చక్రు నాయక్ కడియం ఫౌండేషన్ వారు తమ సొంత ఖర్చులతో విద్యార్థులకు ట్యూషన్ చెప్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు. సోమ రవి ఉపాధ్యాయుడు వీరు, ఉమా మేడం, వాలంటీర్ రవీందర్, అంగన్వాడీ టీచర్ పార్వతి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి : ఖుర్షీద్

నవతెలంగాణ-పెద్దవంగర

అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా సహకార అధికారి ఎస్డీ ఖుర్షీద్ అన్నారు. మంగళవారం పెద్ద వంగర, చిట్యాల గ్రామాల్లోని పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లోని రైతులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ధాన్యం సంబంధిత డబ్బులను వారి ఖాతాల్లో జమ చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో సహకార శాఖ సీనియర్ ఇన్స్పెక్టర్ యాకుబ్ అలీ, పీఏసీఎస్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మురళి, రైతులు పాల్గొన్నారు.

అదనపు బాధ్యతలు అప్పగింత

నవతెలంగాణ-నెల్లికుదురు

జేపీఎస్‌లు సమ్మె నిర్వహిస్తున్న నేపథ్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని పర్యవేక్షకులు సూపరింటెండెంట్ రూపేష్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ రేణుకాదేవి, జూనియర్ అసిస్టెంట్ దీపికలను పంచాయతీ కార్యదర్శులుగా అదనపు బాధ్యతలను అప్పజెప్పినట్లు ఎంపీడీవో శేషాద్రి మండల పంచాయతీ అధికారి బండారు పార్థసారథి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఆఫీస్‌లోని కొంతమంది అధికారులకు అదనపు బాధ్యతలుగా అప్పగించినట్లు తెలిపారు. మండల పరిషత్ సూపరింటెండెంట్ రూపేష్‌కు కాచికల్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా, సీనియర్ అసిస్టెంట్ రేణుకాదేవికి నైనాల గ్రామ కార్యదర్శిగా, జూనియర్ అసిస్టెంట్ దీపికకు రావిరాల గ్రామంగా, సీనియర్ కార్యదర్శులకు ఒక్కొక్కరికి రెండు మూడు నాలుగు గ్రామాలను అదనపు బాధ్యతలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్పజెప్పినట్లు తెలిపారు. దీంతో అధికారులు గ్రామాల్లోకి వెళ్లి పరిశుద్ధ కార్యక్రమాలు చేయించి గ్రామానికి సంబంధించిన కార్యక్రమంలో భాగంగా బ్లీచింగ్ చల్లించడం పల్లె ప్రకృతి వనాలను పరిశీలించడం, నర్సరీని సందర్శించి మొక్కలను పెంచడం ప్రజలకు నీటి సౌకర్యం కల్పించడం మొదలగు పనులను నిర్వహిస్తున్నారని అన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-బచ్చన్నపేట

పారిశుద్ధ కార్మికులకు వెయ్యి రూపాయలు పెంచుతూ సంబంధిత దస్త్రంపై సంతకం పెట్టిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి బచ్చన్నపేట మండల కేంద్రంలో పారిశుద్ధ కార్మికులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, గోపాల్ నగర్ సర్పంచ్ పర్వతం మధు ప్రసాద్‌లు మాట్లాడుతూ సఫాయి వాళ్ళని గుర్తించి వారికి వెయ్యి రూపాయలు పెంచడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఆర్టీసీ కార్మికులను కూడా గుర్తిస్తుందన్నారు. ప్రతి సంస్థను కాపాడుకోవాలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ రెడ్డిని అభినందించిన టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎండీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

గత సంవత్సరం బచ్చన్నపేట మండల వ్యాప్తంగా మూడు వేల మంది రైతులకు ఈ సంవత్సరం ఇప్పటికే వెయ్యి మంది రైతలకు మోటార్ కెపాసిటర్లు ఇవ్వగా ఇంకను సుమారు రెండు వేల మంది రైతులకు మోటారు కెపాసిటర్లు ఒక వారంలో అందించడానికి కృషి చేస్తున్న చల్లా ఏజెన్సీస్, జనగామ జిల్లా రా రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు బాండి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ చల్లా శ్రీనివాస్ రెడ్డి మేనేజింగ్ పార్టనర్‌ను తెలంగాణ రాష్ట్ర టీఎస్ ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఏ.గోపాల్ రావు స్వయంగా ఫోన్ చేసి అభినందించారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మీ లాంటి సేవకులు ఉండడం ఎంతో అభినందనీయం రైతులకు ఎంతగానో ఉపయోగకరమైన కెపాసిటర్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అభినందించారన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-కొత్తగూడ

కొత్తగూడ మండలం పొగుల్లపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబంకు చెందిన గుగ్గిళ్ల కట్టమ్మ (55) అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం మృతురాలి కుటుంబ సభ్యులను శ్రీ రామ కృష్ణసేవాట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ పరామర్శించి మనో ధైర్యం కల్పించారు. అనంతరం గురువారం జరిగే దశ దినకర్మలకు నాలుగు వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు. వీరితో పాటు బిఆర్ఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, పొగుల్లపల్లి సర్పంచ్ అజ్మీర మంగమ్మ రవి చెరో రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. మండల కేంద్రంలోని సిద్ధబోయిన రవి పక్షవాతంతో బాధపడుతున్న రవికి వైద్య ఖర్చుల నిమిత్తం మూడు వేల రూపాయల నగదును శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ ఆర్థిక సహాయంగా అందజేయగా, ఈసం స్వామి 1000 రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ ఇంచార్జ్ కోగిల మహేష్, సర్పంచ్ అజ్మీరా మంగమ్మ రవి, మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, ఈసం స్వామి,ఈసం సమ్మయ్య, భైర బోయిన సదానందం,గంగారం మండల అధ్యక్షులు ఇర్ప సూరయ్య, ఎస్సి సెల్ నాయకులు పసుల గట్టయ్య,దారం సమ్మయ్య, లోడి వెంకన్న,ఆవుల రమేష్ తాళ్లపల్లి ప్రభాకర్,పూల యాదగిరి, ఆగబోయిన రాజయ్య,యూత్ అధ్యక్షులు గుమ్మల వీరస్వామి,ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఆదినారాయణ, చౌలం వేణు, మునిగేల మహేష్ పాల్గొన్నారు.

పొలాల వద్దనే ధాన్యం అరబెట్టుకోవాలి : ఆర్డీవో

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కొనుగోలు కేంద్రాలకు పంట పొలాల వద్దనే ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావాలని రైతులకు ఆర్డీవో కొమురయ్య సూచించారు. మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కొమురయ్య, ప్రాథమిక వ్యవసాయ సంఘం ధనసరి వారు నిర్వహించు ధనసరి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు, పిఎసిఎస్ సీఈవో మల్లారెడ్డి, సెంటర్ ఇన్చార్జిలకు, వ్యవసాయ విస్తరణ అధికారికి పలు సూచనలు ఇవ్వడం జరిగింది. తుఫాన్ హెచ్చరికల ఉన్న దృష్ట్యా రైతు సోదరులు మరో రెండు రోజులపాటు వరి కోతలు కోయవద్దని అదేవిధంగా తుఫాను వెలసినాక వరి పంటను కోసి వారి పొలంలోనే ఆరబోసుకొని 17శాతం లోపు తేమ శాతం ఉండేవిధంగా, ధాన్యంలో చెత్తా,తాలు మట్టి పిల్లలు లేకుండా కొనుగోలు సెంటర్కు తీసుకురావాలని కోరారు.రైతులు టార్పాలిన్ షీట్లతో వరి ధాన్యాన్ని కప్పి అకాల వర్షాల నుంచి కాపాడుకోవాలని సూచించారు. అర్పణపల్లి గ్రామంలో అకాల వర్షంతో నష్టపోయిన పంట క్షేత్రాలను సర్పంచ్, తహసిల్దార్ కేసముద్రం మండల వ్యవసాయ అధికారి వెంకన్న క్షేత్ర పర్యటన చేశారు. అనంతరం మాట్లాడుతూ రైతు సోదరులు, పంట కోతకు వచ్చు సమయంలో వర్షాలు పడినప్పుడు, పొలంలో ఉన్నటువంటి నీటిని,మురుగునీటి కాలువల ద్వారా బయటికి తీసివేయాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి బి.వెంకన్న మాట్లాడుతూ తుఫాను సమయంలో వర్షాలు పడినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సాంకేతిపరమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ దామరకొండ ప్రవీణ్, తహసిల్దార్ కేసముద్రం సాంబశివుడు, వ్యవసాయ అధికారి బి.వెంకన్న, పిఎసిఎస్ ధనసరి సీఈవో గోపాల మల్లారెడ్డి, సబ్బేషన్‌తండా సర్పంచ్ వెంకన్న అర్పణపల్లి సర్పంచ్‌గంధసిరి స్వరూప సోమయ్య అధికారులు డి.రాజేందర్, బి. సుమన్, నాయకులు నజీర్ అహ్మద్, చిలువేరు సమ్మి గౌడ్ రైతులు పాల్గొన్నారు.

నియోజకవర్గ వ్యాప్తంగా యువజన ఆత్మీయ సమ్మేళనాలు

నవతెలంగాణ-కొత్తగూడ

బిఆర్ఎస్ ములుగు జిల్లా పార్టీ అధ్యక్షులు కుసుమ జగదీష్ ఆదేశాల మేరకు ములుగు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో యువజన సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇన్చార్జి కోగిల మహేష్ తెలిపారు.మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోగిల మహేష్ మాట్లాడుతూ మంత్రి సత్యవతి రాథోడ్,జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, ఎంపీ మాలోతు కవితల సహకారంతో కొత్తగూడ, గంగారం మండలాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని మంచి మెజారిటీతో ప్రజలు గెలిపించి కెసిఆర్ ఆధ్వర్యంలో పనిచేసే ప్రభుత్వానికి ఆశీర్వాదం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ భూక్య సురేష్, గంగారం మండల పార్టీ అధ్యక్షులు ఇర్ప సూరయ్య, ఉద్యోగ సంఘం నాయకులు ఈసం స్వామి, రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్, మంగపేట యూత్ మండల అధ్యక్షులు గుమ్మల వీరస్వామి,ఈసం సమ్మయ్య, భైరబోయిన సదానందం, మండల నాయకులు పసుల గట్టయ్య, దారం సమ్మయ్య, లోడి వెంకన్న, ఆవుల రమేష్, తాళ్లపల్లి ప్రభాకర్, పూల యాదగిరి, ఆగబోయిన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

వివోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

వివోఏల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కాంగ్రెస్ మహిళా విభాగ జిల్లా అధ్యక్షురాలు నునావతురాధ, సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వివోఏల నిరవధిక దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం మంగళవారం ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన వివోఏలను సీసీలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. వీరి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని లేనియెడల కాంగ్రెస్ వారికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో మహిళలను సమీకరించి హక్కులు సాధించేవరకు పోరాట నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఇటీవల వర్షానికి తడిసి ఇబ్బంది పడుతున్న రైతులతో మాట్లాడి ధాన్య కొనుగోలు కేంద్ర నిర్వాహకులు కాంటాలు పెట్టడంలో ఎందుకు జాప్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు వరిపల్లి పూర్ణచందర్, కిసాన్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, సిఐటియు మండల నాయకులు బొల్లం ఎల్లయ్య, పుల్లయ్య ఐకెపి వివోఏలు బీరు యాకయ్య, హనుమంతు, స్వప్న, శ్వేత, హైమ, రాధిక, కవిత, విజయలక్ష్మి, ఆదిలక్ష్మి, నసీహత్ బేగం, సరిత, మంజుల, అశోక్, బాలాజీ, శ్రీను పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడవద్దు కొనుగోలు చేస్తాం

నవతెలంగాణ-నెల్లికుదురు

రైతులు పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేస్తారని రైతులు ధైర్యంగా ఉండాలని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు, మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, తహసిల్దార్ యోగేశ్వరరావు, ఎంపీడీవో శేషాద్రిలు అన్నారు. నెల్లికుదురు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డితో కలిసి కొనుగోలు కేంద్రాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ, మాధవి నవీన్ రావు మాట్లాడుతూ అకాల వర్షాలతో ధాన్యాన్ని తడవకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని, త్వరితగతిన కాంటాలు వేసి మిల్లులకు ధాన్యాన్ని పంపించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులను ఇబ్బంది పెట్టకూడదని తెలిపారు. వడ్లు మ్యాచ్ వస్తే కాంటాలు నిర్వహిస్తారని, వ్యవసాయ విస్తరణ అధికారులకు నాణ్యతా ప్రమాణాలను చూసి క్మటోకెన్లు చేయమని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మార్కెట్ కార్యదర్శి సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యదర్శి షంషీర్‌ని మార్కెట్ దడవాయి సంఘం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి సన్మానించడం జరిగింది. మార్కెట్లో దడవాయులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించటం జరిగింది దానికి వారు సానుకూలంగా స్పందించి మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దడవాయి సంఘం అధ్యక్షులు సరసాని సురేందర్ రెడ్డి,కార్యదర్శి చింతల ఉప్పలయ్య, రామకృష్ణ, మంగిలాల్ అశోక్ పాల్గొన్నారు.

తెలంగాణ భరోసా సభ గోడపత్రిక ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల

బహుజన రాజ్యాధికారం కొరకు తలపెట్టిన తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయాలని బిఎస్‌పి నియోజక వర్గ అధ్యక్షుడు బాదావత్ ప్రతాప్ అన్నారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాదులోని విద్యార్థి అమరుల ప్రాంగణం సరూర్ నగర్‌లో బిఎస్‌పి అధ్వర్యంలో నిర్వహించనున్న తెలంగాణ భరోసాసభ గోడ పత్రికను స్థానిక అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఈ సభకు అధిక సంఖ్యలో బహుజలు హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న నాయకులు జీవన్, వాసు, వాగ్య, అజయ్, పవన్, లోకేష్ తదితరులు ఉన్నారువివోఏలు

వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో త్వరలో జరగనున్న శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవనికి హాజరు కావాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌ను కలిసి ఆహ్వానాన్ని ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ ఆహ్వాన పత్రాన్ని అందజేసిన వారిలో గూడూరు లక్ష్మీనారాయణ స్వామి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు నూకల సురేందర్, సమ్మెట సుధాకర్ కోశాధికారి వాంకుడోత్ కొమ్మాలు, కార్యదర్శి మెరుగు నరేష్, వల్లపు శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడలు అవసరం : ఎంపీడీవో

నవతెలంగాణ-చిన్నగూడూరు

చిన్నారులకు విద్యతోపాటు క్రీడలు అవసరమని ఎంపీడీవో శ్యాంసుందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా ఖోఖో, యోగ శిక్షణ తరగతుల శిక్షకురాలు జింక భవాని ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాంపును ప్రారంభించారు. సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతో పాటు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని కోరారు. మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లయ్య, ఎంపిఓ యాకయ్య, పీఈటీ పుష్పలీల పాల్గొన్నారు.

క్రీడలపై అవగాహన ఆసక్తి పెంచుకోవాలి : సర్పంచ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

యువకులు విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకొని భవిష్యత్తుల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని స్థానిక సర్పంచ్ వల్లపు శోభ యాకయ్య అన్నారు. మంగళవారం ఉదయం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో మండల వ్యాప్తంగా కలెక్టర్ ఆదేశాల మేరకు డివైఎస్ఓ ఆధ్వర్యంలో నెల రోజులపాటు నిర్వహించే ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తొర్రూర్ మండలంలో మాటేడు గ్రామంలో వేసవి శిక్షణ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, శిక్షణలో మాటేడు, పోలేపల్లి గ్రామాల నుండి జాతీయ స్థాయిలో ఆడి మన ప్రాంతానికి వన్నె తెచ్చిన క్రీడాకారులు ఉన్నారని, పూర్వవైభవం కొనసాగించాలన్నారు. ఫ్రీ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో కబడ్డీ, ఖో ఖో మాటేడు స్కూల్ క్రీడా ప్రాంగణంలో 2 మే నుండి 31 మే వరకు ఉదయం 6 నుండి 8 గంటల వరకు సాయంత్రం 5 నుండి 06:30 గంటల వరకు ఆయా ఆటల్లో అనుభవజ్ఞులు అర్హులైన వ్యాయామ ఉపాధ్యాయులతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని క్రీడాకారులకు ఆట దుస్తులు, ప్రతిరోజు స్నాక్స్ అందించబడునని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో శాట్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ పినాకపాణి, ఎల్.వెంకటరెడ్డి, క్యాంపు ఇన్చార్జ్ పి.బిక్షపతి, ప్రశాంత్, సురేష్, కరుణాకర్, మహేష్, ఆచార్యకోచ్‌లు వంశీకృష్ణ, శివకుమార్, సురేష్ క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం కేసీఆర్ నువ్వే కొనాలి

మాజీ మంత్రి గుండె విజయ రామారావు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



యాసంగి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చని, తడిసిన ధాన్యం, మొలకెత్తిన ధాన్యం కేసీఆర్ నువ్వే కొనాలని మాజీ మంత్రి, బీజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయ రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని విశ్వనాథపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, తడిసిన ధాన్యం వివరాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన వరి పంట రైతులు కొనుగోళ్ల కేంద్రాలను ఆశ్రయించి పడిగాపులు కాస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అలసత్వం కారణంగా ధాన్యం అకాల వర్షానికి తడిసినా ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్య కొనుగోలు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, కో కన్వీనర్ వీరన్న, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు అక్కిరెడ్డి విద్యాసాగర్ రెడ్డి, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్ రెడ్డి, బూత్ అధ్యక్షుడు మాచర్ల ఎల్లయ్య రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నైనాల గ్రామంలోని ఇటీవల మతి చెందిన ఆకుల మల్లేష్ కుటుంబానికి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జాటోతు హుస్సేన్ నాయక్ ఆదేశానుసారం ఆర్థిక సహాయాన్ని అందించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు చందు రాజ్ కుమార్ యాదవ్ తెలిపారు మంగళవారం కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం నింపే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబానికి పెద్దదిక్కు అయినా మల్లేష్ మతి చెందడం బాధాకరమని అన్నారు ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తమ వంతు కషి చేస్తానన తెలిపారు ఈ సందర్భంగా ఆయన ముగ్గురు పిల్లలకి ఉచిత విద్యను కల్పిస్తానని భరోసా ఇచ్చాడు ఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ వెన్నమల సందీప్ మండల కార్యదర్శి చెట్ల సంతోష్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల శివ సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే రైతులకు కష్టాలు

నవతెలంగాణ-పాలకుర్తి



రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో నించిన రైతులకు అకాల వర్షాల కష్టాలు వచ్చాయని టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఆరోపించారు. మంగళవారం మండలంలోని దర్దేపల్లి విసునూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో సందర్శించి పరిశీలించారు. భారీగా కురిసిన అకాల వర్షానికి దర్దేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలోకి వర్షపు నీరు నిలవడంతో నష్టపోయిన రైతులతో కలిసి రోడ్డుపై బటాయించి ధర్నా నిర్వహించారు. సందర్భంగా లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ అలస్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించడంతో వరి ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దవుతుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ధాన్యపురాశులు కొనుగోలు కేంద్రాల్లో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయన్నారు. అధికారులు స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు చక్రాలరఘు, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి, కార్యదర్శి కారుపోతుల శ్రీనివాస్, సేవాదళ్ ఆర్గనైజర్ గుగ్గిల ఆదినారాయణ, దేవరుప్పుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, బీసీసెల్ అధ్యక్షులు బైకానీ ఐలేష్, ఎస్టి సెల్ అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, మండల నాయకులు నీరటి చంద్రయ్య, చిలివేరు సంపత్, మాడరాజు యాకయ్య, భైరు భార్గవ్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, తాడిశెట్టి నరేష్, బాలగాని యాకయ్య, సోమేశ్వరరావు, బత్తిని సురేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కడుదూరి ప్రభాకర్, ముస్కు అనిల్, చిలువేరి గణేష్, సోమ శ్రీకాంత్, జీడీ నాగరాజు, నాందేటి తిరుపతి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

7 జయశంకర్-భూపాలపల్లి, ములుగు
బుధవారం 03 మే 2023

కంటి వెలుగు శిబిరాలను ఉపయోగించుకోవాలి

డీఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ-వెంకటాపూర్



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు ఉపయోగించుకోవాలని ములుగు జిల్లా వైద్య అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు ఈ సందర్భంగా మండలంలోని బూరుగుపేట గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరం ను చివరి రోజు మంగళవారం సందర్శించి సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాల పైన వయసు కలిగిన వారికి ప్రతి ఒక్కరికి నాణ్యమైన కంటి పరీక్షలు చేయాలని, దగ్గర చూపు ఉన్నవారిని గుర్తించి వారికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వాలని, కంటికి సంబంధించిన క్లిష్టమైన సమస్యలు కనుక ఉన్నట్లయితే వారిని ఉన్నత వైద్యం కోసం కంటి ఆసుపత్రికి రిఫర్ చేయాలని, ప్రెస్క్రిప్షన్ గ్లాసెస్ వెంటనే ఇవ్వాలని ఆదేశించారు. మండలంలో 37139 మంది 18 సంవత్సరాల పైబడిన జనాభా ఉందని, ఇప్పటి వరకు 134 కంటి వెలుగు వైద్య శిబిరాలు నిర్వహించారని, 21 089 మందికి కంటి పరీక్షలు చేసినట్టు తెలిపారు. 2871 మందికి దృష్టి దోషము గుర్తించి దగ్గర చూపు దోషానికి రీడింగ్ గ్లాసెస్ ఇవ్వడం జరిగిందని, తెలిపారు ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ కొరకు 1844 మందికి గ్లాసెస్ ఆర్డర్ చేసినట్టు తెలిపారు. 1238మందికి వచ్చిన ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ భవ్య శ్రీ, చందన, మహబూబ్ బాషా, సిహెచ్ఓ సదానందం, సర్పంచ్ సారంగపాణి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు............



పలిమెల గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవపూర్

కమ్యునిటీ కాంటాక్ట్‌లో భాగంగా మహదేవపూర్ ఉమ్మడి మండలం పలిమెల గ్రామంలో మంగళవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలిమెల ఎస్సై అరుణ్ గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరించారు. మావోయిస్టులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మావోయిస్టుల సమాచారం పోలీస్‌లకు అందించాలని సూచించారు. అనుమానితులకు, కొత్త వారికి ఆశ్రయం కల్పించొద్దన్నారు. ఎవరైనా గ్రామం లోకి వస్తే వారికి సంబంధించిన సరైన ధృవీకరణ పత్రాలు చూపించాలని కోరి వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. ఆయనవెంట సివిల్, సిఆర్పీఎఫ్, సీపీఎఫ్ సిబ్బంది ఉన్నారు.



మోడల్ స్కూల్ లో కొండ చిలువ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఎడ్లపల్లి గ్రామపరిధిలో జంగిడిపల్లిలో తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 15 అడుగుల కొండ చిలువ ఆదివారం రాత్రి కలకలం రేపింది. స్థానికుల,పాఠశాల ప్రిన్సిపాల్ దూడ వెంకటేశ్వర్లు పూర్తి కథనం ప్రకారం ఆంజనేయ స్వామి సందర్శకులు పూజనంతరం మోడల్ స్కూల్ ఆవరణలో నిద్రిస్తుండగా సమీప అటవీప్రాంతం నుంచి 15 అడుగులు ఉన్న భారీ కొండ చిలువ స్వాముల వద్దకు రావడంతో వెంటనే అప్రమత్తమైన కొండ చిలువ విషయం పాఠశాల వాచ్‌మెన్‌కు చెప్పారు.వెంటనే అక్కడికి వచ్చిన ఆయన కొండ చిలువను చంపినట్లు తెలిపారు.పాఠశాలకు సెలవులు కావడంతో స్కూల్ లో విద్యార్థులు ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. మోడల్ స్కూల్‌ను ఆనుకొని దట్టమైన అడవి ఉండటంతో పాములతోపాటు అడవి జంతువులు సంచారం చేసే అవకాశం ఉంది. అధికారులు తగు చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



భూ క్రమబద్ధీకరణకు మరో నెల గడువు

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లా లో జీఓ నెం.58, 59 ద్వారా పేదల ఇండ్ల స్థలాల క్రమబద్ధీకరణకు మే రెండు నుంచి మే 31 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీఓ 58, 59 ప్రకారం ప్రభుత్వ ఆక్రమిత భూములలో ఇండ్లు నిర్మించుకున్న పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్ధీకరించి, హక్కులను కల్పించాలని ప్రభుత్వం మరో నెలరోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఇందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తామని, వ్యవసాయ భూముల నోటరీ సమస్యలను కుడా త్వరలో ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మే 31 వరకు దరఖాస్తులను సమర్పించాలి

నవతెలంగాణ - ములుగు

జీఓ నెం.58, 59 ద్వారా అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు మే 31 వరకు మీ సేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య ఆదివారం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58, 59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీ కరణకు 2014 జూన్ 02 కటాఫ్ తేదీ ఉండగా, దానిని 2020 జూన్ 02 కు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తారీఖున ఉత్తర్వుల సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా భూ క్రమబద్ధికరణకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించి మరో నెలరోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుందని, మీ సేవా ద్వారా మే 31లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

ధరఖాస్తు చేసుకోవాలి : తహసీల్దార్

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని 25 గ్రామపంచాయతీల్లోని గ్రామాల్లో వివాదంలేని ప్రభుత్వ భూములను ఆక్రమించి అందులోఇళ్ల నిర్మాణం చేసుకుని 2020 జూన్ 02 నాటికి నివాసముంటున్నఇళ్లను ప్రభుత్వ జీవో 58, 59 కింద రెగ్యులరైజ్ చేసుకొనుటకు మీ సేవలో ధరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ వై.శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అసైన్మెంట్ భూములను రెగ్యులర్ చేసుకోవడానికి 2023 మే 31 నాటికి చివరి తేదిని పొడిగించడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం బెగులూర్ గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల నారాయణ మంగళవారం మరణించారు. వారి పార్థివ దేహానికి బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, రాష్ట్ర యువనాయకులు జక్కు రాకేష్, ఎంపీపీ రాణిబాయ్, కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకులు, ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ - కాటారం

హైదరాబాదులోని రామంతపూర్, బేగంపేటలోని పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతి ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశానికి ఈనెల 5వ లోగా దరఖాస్తు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, ఏటూరు నాగారం ఐటీడీఏ డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రకటనలో కోరారు. అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురులకు ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు.



రాజకీయ పార్టీల పాత్ర కీలకం

నియోజవర్గ ఓటర్ నమోదు అధికారి,అర్డిఓ కుతాటి రమాదేవి

నవతెలంగాణ - ములుగు

ఓటరు జాబితా నిష్పాక్షిక రూపకల్పనలో రాజకీయ పార్టీల పాత్ర కీలకం అని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, ఆర్డిఓ కుతాటి రమాదేవి అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మంగళవారం ములుగు జిల్లా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షసమావేశం నిర్వహించారు. 01 జనవరి,01 ఏప్రిల్,01 జులై, 01 అక్టోబరు నాలుగు తేదీల ఆధారంగా ఓటర్ల జాబితా సప్లిమెంట్ ముద్రణ గురించి సమీక్షించి, ఓటరుగా నమోదుకై అభ్యర్థనలు, అభ్యంతరాలు, ఓటరు జాబితాలో సవరణలకై అభ్యర్థనలు(క్లెయిమ్స్, అభ్యంతరాలు) జాబితాలను ములుగు జిల్లా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు అందించారు. ములుగు నియోజకవర్గ ప్రాంత ఓటర్లందరూ వారి ఓటును తమ తమ బూత్ లెవల్ అధికారి,సహాయ ఓటరు నమోదు అధికారి(తహసిల్దారు), ఓటరు నమోదు అధికారి(రెవెన్యూ డివిజనల్ అధికారి)ములుగు నియోజకవర్గం కార్యాలయంలోని ఓటరు జాబితాలో సరి చూసుకోవాలని అన్నారు. కొత్తగా ఓటరుగా నమోదుకై ఫారం 6 పెట్టుకోవాలని, ఓటరు జాబితాలోని ఓటర్ల వివరాల సవరణలు ఫారం 8 పెట్టుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ యం సత్యనారాయణ స్వామి ,డిటి ఎలక్షన్ కె విజయకుమార్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



మనోధైర్యంతో శోధించి జయించాలి

సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు

మనుషులకు అనారోగ్య సమస్యలు సహజమని, ఆత్మవిశ్వాసంతో ఎలాంటి వ్యాధినైన మనోధైర్యంతో శోధించి జయించాలని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రానికి చెందిన కొండపర్తి సదాశివచారి వత్తిరీత్యా టైలరింగ్ చేస్తూ జీవనం సాగించేవారు, క్యాన్సర్ వ్యాధితో ఆరోగ్యం క్షీణించి అవస్తలతో మంచానికి పరిమితం అయ్యాడు. టైలరింగ్ యూనియన్ వారు అతడి పరిస్థితిని గురించి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా దష్టికి తీసుకెళ్లారు. మంగళవారం వారితో పాటు తస్లీమా అతడి వద్దకు వెళ్ళగా ఆరోగ్యం మొత్తం క్షీణించిపోయింది. అతడి పరిస్థితిని చూసి తస్లీమా చలించిపోయారు, తస్లీమా అతడిని పట్టుకొని ధైర్యం చెప్పారు. ఆత్మవిశ్వాసంతో ఉంటే ఎలాంటి వ్యాధులైన నయం అవుతాయని,ధైర్యంగా ఉండాలని తస్లీమా అన్నారు. టైలరింగ్ యూనియన్ వారు సేకరించిన డబ్బుతో పాటు సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాయం అందించారు. సదాశివచారి పరిస్థితి సీరియస్ గా ఉందని దాతలు ముందుకు వచ్చి అతడి కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. టైలరింగ్ యూనియన్ సభ్యులు రమేష్, కుమారస్వామి,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



కుట్టు మిషన్ శిక్షణా తరగతులను వినియోగించుకోవాలి

లక్ష్మీదేవి ఎట సర్పంచ్ గట్టు కుమారస్వామి

నవతెలంగాణ-వెంకటాపూర్

ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీదేవి పేట సర్పంచ్ గట్టు కుమారస్వామి అన్నారు. మంగళవారం కే పీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని క్లస్టర్ ఆర్గనైజర్ బీరెల్లి రవితేజ తో కలిసి ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ శిక్షణ తరగతులు ఉపయోగ పడతాయని తెలిపారు. ఉపాధి కల్పిస్తున్న స్వచ్ఛంద సంస్థను అభినందించారు. అనంతరం కేపీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు టి కృష్ణ ప్రసాద్ (రిటైర్డ్ ఐపీఎస్ అధికారి)మహిళలతో వర్చువల్ సమావేశంలో మాట్లాడారు. ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తామని, 90 శాతం శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కుట్టు మిషన్లు ఉచితంగా అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కోఆర్డినేటర్ షర్లి, వివో ఏ లీడర్లు చిర్ర స్వరలత గాజర్ల సరోజన, ట్రైన్ టైలర్ మూల రమ దేవి వాలంటీర్లు బీరెల్లి ప్రశాంత్ ,శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



ఒక్క సిరాచుక్క లక్షల మెదళ్లకు కదలిక

నేడు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం.

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఒక సిరాచుక్క లక్ష మెదళ్లకు కదలికని సమాచారహక్కు చట్టం రక్షణ వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రములో మాట్లాడారు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని మే 3వ, తేదీన యునెస్కో మొదట నిర్వహించిందన్నారు. ఆఫ్రికా ఖండంలోని నమీబియా దేశపు విండో హాక్ నగరంలో 1991,ఏప్రిల్ 29 నుండి, మే 3 వరకు నిర్వహించిన సమావేశంలో పత్రికాస్వేచ్ఛకు సంబంధించిన పలు తీర్మానాలను చేశారని చెప్పారు.స్వేచ్ఛాయుతమైన స్వాతంత్రమైన ప్రపంచ వ్యాప్తంగా బహుళ జాతులను సమన్వయానికి మాధ్యమంగా ప్రజాస్వామ్యం వర్ధిల్లడానికి ఆర్థిక అభివద్ధిని పౌరుల ప్రాథమిక హక్కు అయినా పత్రికా స్వేచ్ఛను పరిఢ విల్లడం అవసరమన్నారు.ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం ప్రపంచ పత్రికా దినోత్సవం డిసెంబరు 1993 ప్రకటించింది. ఐక్యరాజ్య సమితి 19 ఆర్టికల్‌లోనే, పత్రికా స్వేచ్ఛను, సంబంధించిన మూలాలను ఇమిడి ఉన్నాయని తెలిపారు. భావ ప్రకటన స్వేచ్ఛగా అభిప్రాయాలను కలిగి ఉండటం ప్రపంచంలో పత్రిక పౌరుని ప్రాథమిక హక్కని, ఈ హక్కులను ఇతరులు దయాదాక్షిణ్యాలతో వచ్చినవి కావని అన్నారు. రాజకీయాల్లోనే పరిపాలన లోనూ స్వచ్ఛతను విలసిల్లడానికి పరిగెత్తు కాలంలో సమాంతరంగా ప్రజలకు ముంగిటికి వార్తలను అందించే విలేకరులు పత్రికా స్వేచ్ఛ ప్రతి సమాజానికి వ్యక్తి జీవనానికి అత్యంత కీలకమైనదన్నారు. దేశంలో కానీ సమాజంలో కానీ పత్రికా స్వేచ్ఛను నియంత్రించి ఉంటే ఆ సమాజాన్ని అంధకారంలో నెట్టినట్టేనన్నారు. పత్రికాస్వేచ్ఛ పారదర్శకత ద్వారా సుపరిపాలన పెంపొందించిందన్నారు. పత్రికా స్వేచ్ఛను అనుసంధానము చేసే వారధి వంటిదని, పత్రికాస్వేచ్ఛ తప్పనిసరి, ఇందుకు కృషి చేస్తున్నామన్నారు.



ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు మద్దతు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లా భాల్కి నియోజకవర్గంలో రాష్ట్ర అసెంబ్లీ ఎలన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ భాల్కీ నియోజకవర్గ అభ్యర్థి ఈశ్వర్ ఖాద్రేకు మద్దతుగా మంగళవారంఏఐసీసీ సెక్రెటరీ, కర్నాటక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి,మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. భాల్కీ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖార్గే, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలతో కలిసి శ్రీధర్ బాబు ప్రచారం చేపట్టారు.



అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించాలి

నవతెలంగాణ- కాటారం

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ సంఘం భవన నిర్మాణా నికి ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరించాలని కాటారం మండల అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్ ఇసునం మహేందర్, జిల్లా నాయకులు మంత్రి మధు, మెట్టు పురుషోత్తం, పొట్ట పోచయ్య, అత్కూరి బాలరాజు తదితరులు ప్రకటనలో కోరారు. మంథని నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీధర్ బాబు రూ.10 లక్షలు అంబేద్కర్ సంఘం భవన నిర్మాణానికి మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ స్థలం లేకపోవడం వల్ల జాప్యం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం స్థలాన్ని ఎంపిక చేయాలని కోరారు.

దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

మహిళా సంక్షేమశాఖలో ఖాళీల భర్తీ కి కాంట్రాక్టు పద్ధతి లో ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యంగుల సంక్షేమ అధికారి సబిత తెలిపారు. హనుమకొండ జిల్లాలో ఏర్పాటు చేయబోయో డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపరమెంట్ ఆఫ్ ఉమెన్ కాంట్రాక్టు బేసిక్ కింద మార్చి 2026 వరకు పనిచేయుటకు గతంలో మే7 సాయంత్రం ఐదు గంటలు కాగా ప్రస్తుతం మే 8 సాయంత్రం ఐదు గంటల వరకు సవరణ చేశారన్నారు. జనరల్ స్పెషలిస్ట్ పోస్టులకు , స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్షియల్ లిటరసీ , మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టునకు స్త్రీలు, పురుషులు అర్హులు అని అన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను హనుమకొండ కలెక్టరేట్‌లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో అన్ని ధ్రువపత్రాలను గెజిటెడ్ ధ్రువీకరణతో సమర్పించాలన్నారు. దరఖాస్తు ఫారం కోసం జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



కుందురుపల్లిలో బొడ్రాయి ప్రతిష్టాపన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని కుందయ్యపల్లి (చెల్పూరు) గ్రామంలో బొడ్రాయి, భూలక్ష్మీ, పంచముఖ హనుమాన్, వినాయక, జంటనాగులు, ఒంటెవాహన ప్రతిష్టాపన వేడుకలు అత్యంత వైభవంగా జరిపారు. మంగళవారం టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. అంతకుముందు ఆయనకు ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామస్తులంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జీఎస్సార్ ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానం చేశారు. ఆయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, ఎంపీపీ కావటి రజిత - రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, పరశురాములు, మల్లికార్జున్, రాకేష్, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.



అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-గణపురం

మండలంలోని పరశురామ్‌పల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సర్పంచ్ తాళ్లపల్లి మంజుల భాస్కరరావు ఆధ్వర్యంలో ప్రతిష్ట వేడుకలను జరుపుకోగా ఊరంతా కలిసి హెూమంలో పాల్గొన్నారు. టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. అనంతరం జీఎస్సార్ ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో సన్మానం చేశారు.



బొడ్రాయి ప్రతిష్టాపన ఏఎమ్మార్ చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కాపురం ఓపిసి బ్లాక్-1 ఉపరితలంలో బొగ్గు తవ్వకాలు చేపట్టిన ఏఎమ్మార్ ఇండియా లిమిటెడ్ కంపెనీ బొడ్రాయి ప్రతిష్టాపనకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుంకు హామీ ఇచ్చినట్టు గ్రామస్తులు తెలిపారు. మంగళవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఇటీవల కంపెనీ యజమాని మహేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథ రాజు,వైస్ ప్రెసిడెంట్ ప్రబకారెడ్డికు వినతిపత్రం అందజేయగా వారు సానుకూలంగా స్పందించి ముందుకు వచ్చిన ఏఎమ్మార్ కంపెనీ సిఎండి మహేష్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ విశ్వనాథ్ రాజు,వైస్ ప్రెసిడెంట్ .ప్రభాకర్ రెడ్డికి తాడిచెర్ల గ్రామ ప్రజలు, భూనిర్వశితుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దండు రమేష్, అక్కపాక సమ్మయ్య, ఇందారపు చంద్రయ్య, ఎండి అజ్మత్ అలీ, రామిడి గట్టయ్య, కెసారపు చంద్రయ్య, ఆర్ని సత్యనారాయణ, రావుల ఆంజనేయులు, బొబ్బిలి రాజు, రేపాల హరీష్,రామిడి సమ్మయ్య,గట్ల సత్యనారాయణ, పైడాకుల బిక్షపతి, బండి మల్లయ్య, ఇందారపు సారయ్య తిక్క శ్రీకాంత్, పైడాకుల మొండయ్య పాల్గొన్నారు.



పంచముఖ ఆంజనేయస్వామి స్నపనం

నవతెలంగాణ-మంగపేట

శ్రీహేమాచల లక్ష్మీనర్సింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో మంగళవారం ఆలయ ప్రాంగణంలోని పంచముఖ ఆంజనేయస్వమి స్నపనం గరుడ పతలేఖనం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. యాజ్ఞికులు అమరవాది మురళీక్రిష్ణమాచార్యులు రుత్వికులు పెరంబుదూరు మదన్మోహనాచార్యులు, పవన్కుమారాచార్యులు, రామనర్సింహాచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజాచార్యులుల ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు గరుడాధివాసం కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో వ్రణం సత్యనారాయణ, చైర్మన్ నూతులకంటి ముకుందం, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కాలమల రాజశేఖరశర్మ, వెంకటనారాయణశర్మ, రాజీవ్ ఫణిశర్మ, పవన్ కుమారాచార్యులు, ఈశ్వరచంద్ రామానుజ, సిబ్బంది సీతారాములు, సుధీర్, గణేష్, అజయ్, నవీన్, నాగార్జున, పుల్లయ్య, నాగేశ్వరరావు, నర్సింహారావులు పాల్గొన్నారు.



శరవేగంగా బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమాలు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఈనెల 5 నుండి 7వ తేదీ వరకు రాంపూర్ రెవెన్యూ గ్రామంలో నిర్వహించే బొడ్రాజి ప్రతిష్టాపన కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే నాభి శిల బొడ్రాయి శ్రీదేవి భూదేవిల ప్రతిష్టాపన పీఠం పూర్తిగా నిర్మాణం కాగా మంగళవారం యాగశాల నిర్మాణాన్ని కూడా పూర్తి చేశారు. మరో రెండు రోజుల్లో మిగిలిన పనులను పూర్తిచేసుకుని పూర్తి చేసుకుని పూజా కార్యక్రమాలకు సిద్ధం అవుతున్నట్లు కమిటీ చైర్మన్ ఇదునూరి వెంకట పాపి రెడ్డి తెలిపారు. ప్రచార కార్యక్రమాన్ని పూర్తి చేసుకొని ఆహ్వాన పత్రికలను పంపిణీ చేస్తున్నామన్నారు. బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.